PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రతి శుక్రవారం | కాత్త సీరియల్సుతో వ్యంగ్య చిత్రాలతో తాజాసినివార్తలతో వెలువడుచున్నది. | తప్పక చదవండి

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA — Regd. No. H/HD 231—Licenced to Post Without Prepayment. — హైదరాబాదు — మంగళవారం — 20—4—1982 — సంపుటం: 69 — సంచిక: 19 — పుటలు: 8 — వెల: 50 పైసలు — ★ HYDERABAD EDITION

ఫోన్: 4404, 3689 దావణగెరె-577002
సమీప ఏజంటును లేదా నేరుగా కంపెనీని సంప్రదించండి
భారీ పర్యములు నుండి రక్షణకు
'డబుల్ బర్డ్' బ్రాండ్ టార్పాలిన్లు
తయారుచేయువారు:
డబుల్ టార్పాలిన్ ఇండస్ట్రీస్

భారత్-సౌదీ అరేబియా సహకారం

ముస్లిం దేశాల్లో శ్రీమతి గాంధీ పర్యటనపట్ల పాకిస్తాన్ గగ్గోలు

రియాద్, ఏప్రిల్ 19:

భారత్ సౌదీ అరేబియాల మధ్య ఆర్థిక సహకారాన్ని అధికం చేయడానికి ఈ ప్రాంతంలో ఉద్రిక్తతల తగ్గింపుకు కృషిని రెట్టింపు చేయడానికి ఉభయదేశాలు అంగీకరించాయి.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ప్రథమ ఉప ప్రధాని, యువరాజు ఫహద్ జరిపిన చర్చలలో పై నిర్ణయాలు చేశారు, వీరిరువురు 100 నిముషాలసేపు చర్చలు జరిపారు. సీనియర్ మంత్రులు ఉభయులూ చర్చలతో సహాయపడ్డారు.

పట్టాభిషిక్తుడైన యువరాజు ఫహద్కు, యువరాజులు సుల్తాన్ (రక్షణ మంత్రి) అబ్దుల్లా (ద్వితీయ ఉప ప్రధాని) శ్రీమతి ఇందిరాగాంధీ భారత్ ఆహ్వానించగా నారా ఆహ్వానానికి ఆమోదం తెలిపారు.

శ్రీమతి గాంధీతోపాటు చర్చలలో ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్ముఖర్జీ, యాత్రాశాఖ సహాయమంత్రి శ్రీ ఇక్బాల్ అలంఖాన్, రెవ్వేల సహాయమంత్రి శ్రీ జాఫర్షరీఫ్, ప్రధాని ప్రధాన కార్యదర్శి డా॥ పి. సి. అలెగ్జాండర్ ప్రభృతులు పాల్గొన్నారు.

ప్రెస్ ఇన్ఫో శ్రీమతి గాంధీసువన్ సూట్కి స్వయంగావచ్చి, చర్చలకు ఆమెను కాన్ఫరెన్స్ హాలుకు తీసుకు వెళ్లారు.

భారత విదేశ విధానంవల్ల ఆయన హర్షం వ్యక్తంచేస్తూ, రెండుదేశాలదీ అదే విధానమన్నారు.

అమెరికా విషయంలోనూ, రష్యా విషయంలోనూ భారత వైఖరిపట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు.

భారత్-సౌదీ అరేబియాల మధ్య సహకారానికి ఎంతో అవకాశం ఉన్నదని, త్వరలో సౌదీ అరేబియాను పారిస్లాగా అభివృద్ధి చేయదలచుకున్నామని ఆయన చెప్పారు.

కేవలం 70 లక్షలు మాత్రమే జనాభా, బోలెడంత చమురు సంపద గల ఈ దేశ ప్రభుత్వానికి ప్రిన్స్ ఫహద్ అధిపతి అని చెప్పుకోవచ్చు.

ప్రధాని శ్రీమతి గాంధీ స్నేహపూర్వకంగా సౌదీ ప్రజలకు ఒక ఏనుగు గున్నను బహూకరించారు.

1956 లో నెహ్రూ ఇక్కడికి వచ్చినప్పుడు ఒక ఏనుగును బహూకరించారు. అది ఇప్పటికి చక్కగా వుంది. శ్రీమతి గాంధీ ఇచ్చిన ఏనుగు పేరు బహదూర్. అప్పుడే అది జనాన్ని ఆకట్టిస్తోంది కూడా.

ఇది ఇలా వుండగా ప్రధాని ఈ పర్యటనవల్ల పాకిస్తాన్ పత్రికలు గగ్గోలు పెడుతున్నాయి.

ఇది పాకిస్తాన్ను దెబ్బతీసేందుకు చేసిన ఎత్తుగడేనని పత్రికలు వ్రాస్తున్నాయి.

శ్రీమతి గాంధీ స్వలాభంకోసం చేసిన పొగడ్తలకు సౌదీ అరేబియా పాలకులు ఉప్పిబోరాదని ఉర్దూ పత్రిక నవా-ఎ-వక్త్ వ్రాసింది.

సౌదీ అరేబియాలో అన్నట్లు శ్రీమతి గాంధీకి పాకిస్తాన్ బలంగా ఉండరాదనే కోరికవుంటే అమెరికానుంచి పాకిస్తాన్ కొన్న ఆయుధాలు తెచ్చుకుంటున్నందుకు అంత రభసచేసేవారుకాదని వ్రాసింది.

శ్రీమతి గాంధీ పర్యటన ఉద్దేశ్యం పాక్-సౌదీ సంబంధాల్లో చీకతితినుకు రావడమేనని సౌదీ పాలకులు శ్రీమతి గాంధీ మాయలో పడరాదని ఈ పత్రిక హెచ్చరించింది.

శ్రీమతి గాంధీ గల్ఫ్దేశాల్లో జయప్రదంగా పర్యటించి ఇప్పుడు ఇస్లామిక్ కేంద్రస్థలానికి వెళ్ళారని. శ్రీమతి గాంధీ హాతుర్యంగా మాటలు చెప్పి తన పనులు చేసుకుపోవడంలో ప్రసిద్ధులని, అందువల్ల ఆమె పర్యటన గురించి పట్టించుకోకుండా వుండలేమని ఇంగ్లీషు పత్రిక ది ముస్లిం వ్రాసింది. పాకిస్తాన్ను దెబ్బతీసే వ్యూహాత్మక ప్రయత్నంలో శ్రీమతి గాంధి పర్యటన ఒక భాగం కావచ్చునని వ్రాసింది, శ్రీమతి గాంధి వెళ్ళినది స్పష్టంగా పాకిస్తాన్ భూభాగానికి అని ఈ పత్రిక పేర్కొన్నది.

ఇది ఇలా వుండగా అధ్యక్షుడు రీగన్ ఆహ్వానంపై శ్రీమతి గాంధి జూన్లో అమెరికాలో పర్యటిస్తారని న్యూయార్క్ వార్తలు తెలుపుతున్నాయి.

హడ్కోకు 147.5 లక్షల పౌండ్లు బ్రిటిష్ ఋణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:

హడ్కోకు 147.5 లక్షల పౌండ్లు ఋణం యిచ్చేందుకు బ్రిటన్ అంగీకరించింది.

ఈ మొత్తమునుండి రాష్ట్ర గృహ నిర్మాణ మండలులకు, ఆర్థికంగా వెనుకబడినవర్గాలకు గృహనిర్మాణ పథకాలు చేపట్టే యితర సంస్థలకు హడ్కో రుణాలు ఇస్తుంది.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:

ఈ ఏడాది 13.4 కోట్ల టన్నులు ఆహార ధాన్యాలు ఉత్పత్తి అవుతాయని అందనా వేయబడినట్లు వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఆర్. ఎ. స్వామి నాథన్ లోక్సభకు తెలియజేశారు.

కార్టూన్ కథ

అందరికీ కూడూ, గుడ్డా. గూడు ఇవ్వడం తర్వాత సంగతి గానీ, ఓటు కెంత ఇస్తారో చెప్పండి-మా పేట ఓటు వేయిస్తాను!

జనతా పేరు, చిహ్నంపై రాజీ వుండదు: డా. స్వామి

పాట్నా, ఏప్రిల్ 19:

జనతాపార్టీ పేరు, చిహ్నం, పతాకం వీటిని మార్చడానికి వీలు లేదని, ఇతర పార్టీలలో ఐక్యతకోసం వీటి విషయంలో రాజీపడేలేదని పార్టి నాయకుడు డా. సుబ్రమణ్యస్వామి చెప్పారు.

ఐక్యతను కోరే ప్రతిపక్షాలు ఒకే పేరు, చిహ్నం, పతాకం క్రిందికి రావాలని డా. స్వామి సూచించారు.

ఇదిఇలావుండగా 1977జనతాఉత్సాహాన్ని పునరుద్ధరించే ఉద్దేశ్యంతో సాధ్యమైనంత త్వరలో మూడు పార్టీల మధ్య ఐక్యతను సాధించేందుకు కృషి కొనసాగుతుందని లోక్దళ్ నాయకుడు శ్రీ బిజు పట్నాయక్ భువనేశ్వర్లో చెప్పారు.

బి. జె. పి. ఉపాధ్యక్షుడు శ్రీ సుందర్ సింగ్ భండారి ప్రతిపక్షాల ఐక్యత ప్రయత్నాలగురించి నానిక్లో వ్యాఖ్యానిస్తూ అధినాయక చర్చల వల్ల పాలక పక్షానికి ప్రత్యామ్నాయం ఏర్పడబోదన్నారు. వ్యవస్థాపరమైన మార్పులు, ఉద్దేశ్యమైన కార్యక్రమం వున్నప్పుడే అది సాధ్యమని ఆయన అన్నారు.

ప్రతిపక్షాల ఐక్యతకు బి. జె. పి. వ్యతిరేకం కాదని, వచ్చే ఉపఎన్నికల్లో ఇం.కాం అభ్యర్థులపై నిలబెట్టి అభ్యర్థిని ఓటుపెట్టడంలో సహకారాన్ని అందించగలదని ఆయన చెప్పారు.

స్థానాల సర్దుబాట్ల విషయంలో సౌహార్దమైనంత ఎక్కువగా అవగాహనకు తీసుకు రావడానికి తమ పార్టీ ప్రయత్నించ గలదని లోక్దళ్ నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ న్యూఢిల్లీలో చెప్పారు.

ఈ విషయంలో బి. జె. పి., కాంగ్రెస్(యస్). కాంగ్రెసు (జె-జగ్జీ) పార్టీలతో సహా అన్ని ప్రతిపక్షాలతోనూ సంప్రదింపులు జరుపుతగని ఆయన చెప్పారు.

ఇది ఇలా ఉండగా గాంధ్వాల్లో మే 10 న జరిగే ఉప ఎన్నికలో శ్రీ హెచ్. ఎన్. బహుగుణను ఐదు పరపక్షాలందిగా కాంగ్రెస్ (ఎస్) నాయకుడు శ్రీ దేవరాజ అరసు ప్రతిపక్ష అన్నిటికీ విజ్ఞప్తిచేశారు.

గాంధ్వాల్లో పాలక పక్షం ఎన్నికల సంప్రదాయాలన్నిటికి తిలోదకాలిచ్చింది. తమకు ఈ ఎన్నికకు ప్రాముఖ్యం వున్నదని శ్రీ అరసు ఢిల్లీలో చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ బహుగుణ విజయం వ్యక్తిగతంగా ఆయన ఒక్కడికే గాక సామ్యవాద ప్రజాస్వామ్య శక్తులన్నిటికి విజయం కాగలదన్నారు.

త్వరలోనే మంత్రివర్గ పునర్నిర్మాణం

మదరాసు, ఏప్రిల్ 19:

మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ "చేరువలోనే" వుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బి. వెంకట్రామ్ విలేఖరులకు చెప్పారు. ఈ నెలాఖరులోగానే అది జరుగుతుందా అని ప్రశ్నించగా "అలానే జరుగుతుందని ఆశిస్తాం" అని ఆయన అన్నారు.

ఇటీవల తాము ఢిల్లీ వెళ్లినప్పుడు యీ విషయాన్ని రాష్ట్రానికి సంబంధించిన అనేక విషయాలను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో చర్చించామని ఆయన అన్నారు. శ్రీ వెంకట్రాం సోమవారం ఉదయం ఇక్కడికివచ్చారు, రెండురోజులు ఇక్కడ ఉంటారు.

ఇటీవల "తెలుగుదేశం" పార్టీని ఏర్పాటుచేసిన శ్రీ ఎన్.టి.రామారావు "కొంత సందడి" చేస్తున్నారని. వారి పాత్రలు ఎక్కువ శబ్దం చేస్తాయనే ఇంగ్లీషు వారనుడి మీకు తెలియనిది కాదని శ్రీ వెంకట్రామ్ అన్నారు. ప్రాంతీయ తత్వాన్ని వెంపొందించడమే ఆ పార్టీ లక్ష్యమని, అది మంచికాదని ఆయన అన్నారు.

రెండు రాష్ట్రాలకూ ఆసక్తికరమైన విషయాలపై తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్తో మంగళవారం చర్చలు జరుపుతామని ఆయన చెప్పారు. మదరాసుకు కృష్ణా జలాలు ఇవ్వడం గురించి ప్రత్యేకంగా మేమూ (నేను ప్రతినిధులమే, ఇంతకుముందు ప్రజా ప్రతినిధులు ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఉంటా"మని ఆయన అన్నారు.

మా రాష్ట్ర ప్రయోజనాలను గురించి మేము ఆలోచించడం తమ ధర్మమని, అయితే ఇతర రాష్ట్రాలలో తమ పోరుగులు బాధపడుతుంటే సహాయపడటానికి ఆంధ్రప్రదేశ్ వెనుకాడదని శ్రీ వెంకట్రామ్ అన్నారు. తమిళనాడుతో సహా ఇతర రాష్ట్రాల ప్రజలుకూడా ఇదే పద్ధతిని నవలంబించాలని కోరుతామనీ అన్నారు.

రాష్ట్ర మంత్రివర్గం వచ్చే సమావేశంలో పరిస్థితి సంతటినీ సమీక్షించే వరకూ రాష్ట్ర గృహనిర్మాణమండలి ఇళ్ళలో విచక్షణాధికారంతో కేటాయించే కోటా కేటాయింపులను నిలిపి ఉంచమని ఉత్తరువు చేశామని శ్రీ వెంకట్రామన్ చెప్పారు.

ఇక్కడి తెలుగువారికోసం, తెలుగు చలనచిత్ర పారిశ్రామికులతో చర్చలు జరపడానికిఆదివారం ఇక్కడికివచ్చారు, జాతీయ చలనచిత్ర అభివృద్ధిసంస్థ అధ్యక్షుడు శ్రీ డి. వి. ఎస్. రాజు ఇందో తెలుగు చలనచిత్ర పరిశ్రమ ప్రతినిధులతో ఆయన చర్చలుజరిపారు.

కొన్నిపక్షాల ప్రతినిధివరం ఒకటి ముఖ్యమంత్రిని కలిసి మంత్రివర్గంలో ఒక స్థానాన్ని చేర్చుకోవాలని కోరుతూ ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

ఇల్లు వచ్చిన రంగారావు వేరు

హైదరాబాదు, ఏప్రిల్ 19:

ప్రభుత్వ కోటాక్రింద హౌసింగు బోర్డు ఇళ్ళు కేటాయించిన శ్రీ పి. వి. రంగారావు తాను కాదని, వేరొకరని విదేశాంగమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు కుమారుడు శ్రీ పి. వి. రంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇళ్ళుపొందిన శ్రీ రంగారావుకు శ్రీ వరసింహారావుతో సంబంధంలేదని ఆయన అన్నారు.

బొంబాయి జౌళి కార్మికుల సమ్మెపై చర్చకు లోక్సభలో తిరస్కృతి: ప్రతిపక్షాల వాకౌట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:

బొంబాయి జౌళి మిల్లు కార్మికుల సమ్మె అనంతంగా కొనసాగుతుంటంపై ప్రభుత్వాన్ని అభికంసిస్తూ ఒక నాయిదా తీర్మానం ప్రవేశపెట్టడానికి లోక్సభలో ప్రతిపక్ష సభ్యులు చేసిన ప్రయత్నం విఫలమైంది.

స్పీకర్ శ్రీ బలరామ్ జక్కర్ ఈతీర్మానానికి సంబంధించిన నోటీసును సోమవారం తిరస్కరించారు. ఆయన నిర్ణయానికి నిరసనగా సభలో ప్రతిపక్షాలు దాదాపు అన్నీ వాకౌట్ చేశాయి.

ప్రశ్నోత్తరాల సమయం ముగియగానే జనతా నాయకుడు శ్రీ దండవతే నిలబడి, బొంబాయిలో రెండు వారాలుగా లక్షల జౌళి కార్మికులు మూడు నెలలుగా సమ్మె సాగిస్తున్న విషయం స్పీకర్ దృష్టికి తెచ్చారు. ఈ సమ్మె వల్ల దేశానికి రోజుకు నాలుగు కోటి రూపాయల మేరకు నష్టం వస్తున్నదని, కేంద్రం జోక్యం చేసుకుని సమ్మె ముగింపుకు తోడ్పడాలని ఆయన కోరారు.

శ్రీయుతులు ఇంద్రజిత్గుప్తా (సి. పి. ఐ.) శ్రీ రామవిలాస్ పాస్వాన్ (లోక్దళ్) హరికేష్ బహదూర్ (డి. యస్. పి) కూడా శ్రీ దండవతేతో గొంతు కలిపారు.

ఇది ఒక రాష్ట్రానికి సంబంధించిన అంశమని పేర్కొంటూ ప్రతిపక్ష సభ్యుల విజ్ఞప్తిని స్పీకర్ తిరస్కరించారు.

వాణిజ్యమంత్రి గతవారం తమకాలి పద్దులపై చర్చ సందర్భంగా మాట్లా

(6.వ- పేజీ చూడుడు)

రాష్ట్రజనతా కార్యదర్శిరాజీనామా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19

రాష్ట్ర జనతాపార్టి కార్యదర్శులలో ఒకరైన శ్రీ ఎం. కిషన్రావు జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు అయితే తాను కాంగ్రెస్(ఐ)లో గాని నియంతృత్వ ధోరణిగల ఏ పార్టీలో గాని చేరబోనని సోమవారం ఆయన ఇక్కడ విలేఖరులకు చెప్పారు.

స్నేహితులను సంప్రదించిన తర్వాత ఏ పార్టీలో చేరాలో నిర్ణయిస్తానని అన్నారు. తెలుగుదేశం గురించి మీ అభిప్రాయం ఏమిటని అడగగా శ్రీ ఎన్.టి. రామారావు 'స్వతంత్రమైన' నాయకులని ఆయన రాజకీయాలలో ప్రవేశించడాన్ని చాలాకాలం ముందే ఆహ్వానించానని ఆయన చెప్పారు.

రాష్ట్ర జనతా పార్టీ నాయకత్వంపై ముఖ్యంగా శ్రీ జైపాల్రెడ్డిపై శ్రీ కిషన్ రావు ఆరోపణలు చేశారు. జనతా పార్టీ ఒకప్పటి భాగస్వామ్య పక్షాలను ఏకం చేయడానికి పనిచేస్తు ఏర్పాటు చేయాలని ప్రయత్నించాను. రాష్ట్ర శాసన సభలో జనతా లోక్దళ్ కలిసి ఉమ్మడి ఐక్య సంఘటన పక్షం శాసన సభలో ఏర్పాటుచేయాలని రాష్ట్ర జనతా కార్యవర్గ సభ్యుల సమావేశం ఇటీవల తీర్మానించింది ఈ తీర్మానం అమలు కాకుండా శ్రీ జైపాల్ రెడ్డి పార్టీ అధ్యక్షుడు శ్రీ బాబుల్ రెడ్డిపై ఒత్తిడి తెచ్చారని శ్రీ కిషన్ రావు ఆరోపించారు.

శాసన సభ ఐక్య సంఘటనల చేరడానికి లోక్దళ్ సిద్ధంగా వుండింది. కాని జాతీయ స్థాయిలో ఐక్యత లేనిదే రాష్ట్రంలో విలుకాదని శ్రీ జైపాల్ రెడ్డి అన్నట్టుకున్నారని ఆయన అన్నారు.

త్యాగాలు చేశైనా, ప్రతిపక్షాలు ఐక్యత సాధించాలనే అహ్మదాబాద్ మహాసభ తీర్మానాన్ని త్రికరణ శుద్ధిగా అమలు చేయడం లేదని, లోక్దళ్, కాంగ్రెస్ (ఎస్) లను చీల్చడానికి ప్రయత్నించి, వాటితో ఐక్యత సాధించడానికి జరుగుతున్న చండీగఢ్ సదస్సు వల్ల లాభంలేదని ఆయన నిందించారు.

జనతా కార్యవర్గ సమావేశం నిన్న శ్రీ బాబుల్ రెడ్డి ఇంట్లో జరిగినప్పుడు శ్రీ జైపాల్రెడ్డి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డట్టు తనపై ఆరోపణలు చేశాడని శ్రీ కిషన్రావు చెప్పారు. పార్టీ తెలంగాణా కార్యవర్గ సభ్యుల సమావేశం నేను గతంలో ఏర్పాటు చేశాను. ఆ సమావేశం, శ్రీ రామారావును ఆహ్వానించడం పార్టీ వ్యతిరేకమని శ్రీ జైపాల్ రెడ్డి అన్నాడు. జనతా పార్టి ప్రతిపక్షం ఐక్యత సాధించలేదని, కాంగ్రెస్(ఐ)ని తొలగించ లేదని నిర్ధారణకు వచ్చి తీయ పార్టీలో కార్యవర్గ సభ్యులను చేర్పించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశాడు. అయితే కార్యవర్గ సభ్యులు యీ ప్రయత్నాలు వ్యతిరేకించి తెలుగు దేశం కాంగ్రెస్(ఐ)కి ప్రత్యామ్నాయం కాలేదని తీర్మానించారని శ్రీ రెడ్డి తెలిపారు.

హైదరాబాద్లో నిన్న ఆదివారం జరిగిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి శ్రీ కిషన్రావు హాజరుకాగా, సమావేశం అతనిపై ప్రవర్తించిన తీరు రాహిత్యం ఆరోపించింది. శ్రీ కిషన్ రావు క్షమాపణలు చెప్పుకొని, పార్టీ కార్యదర్శి పదవికి రాజీనామా చేశాడు. రాజీనామాను తాను ఈ ఉదయమే ఆమోదించానని చెప్పాడు.

శ్రీ హెచ్చే సూచించినట్టు బర్తరఫ్ చేయరాదని అనుకొని సస్పెన్షన్కు కూడా వెనుకాడుతుంటే, ఈ రోజు విలేఖరుల గోష్ఠిలో తనపై, శ్రీ జైపాల్ రెడ్డిపై ఆరోపణలు చేశారని. అవి తప్పు కావని ఆయన వివరించాడు.

"తెలుగుదేశం"పై తమ పార్టీ ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని, నియంతృత్వంపైఆధారపడ్డతనపై వారిని స్పష్టంగానే తాము ఆ పార్టీని అంటనా వేయవచ్చని అన్నాడు.

చరణ్ తో రాజీ ఈ ఎన్నికల వరకే పరిమితం: బిజూ స్పష్టీకరణ

భువనేశ్వర్, ఏప్రిల్ 19:

లోక్దళ్ అధ్యక్షులు శ్రీ చరణ్ సింగ్తో రాము, శ్రీ కుంభారాం, శ్రీ దేవీలాల్ బుజుర్గుకున్న రాజీ కేవలం హర్యానా, హిమాచల్ ప్రదేశ్లలో ఎన్నికల వరకే పరిమితమని శ్రీ బిజూ పట్నాయక్ చెప్పారు. ఒడిస్సా లోక్దళ్ సమావేశంలో ప్రసంగిస్తూ చండీగఢ్ సదస్సులో జరిగిన ప్రతిపక్షాల ఐక్యత కృషిలో దీనికి ఏమాత్రం సంబంధంలేదని స్పష్టం చేశారు.

హర్యానాలో లోక్దళ్ విజయాలు సాధించాలంటే చరణ్ సింగ్, దేవీలాల్ కలసి కృషిచేయాలన్నది. యదార్థాన్ని తాము అంగీకరించామని శ్రీ పట్నాయక్ తెలిపారు, అయితే హర్యానా, హిమాచల్ ప్రదేశ్లలో ఎన్నికల వ్యవహారం పరిమిత మయిన దిగా వర్ణించారు, 1977 జనతా సమైక్యతాభావాన్ని తిరిగి పెంపొందించాలంటే కొంత ఓర్పు, సహనం, త్యాగం, అవసరమని ఈ లక్షణాలు కొందరు లోక్దళ్ నాయకులలో లేవని అన్నారు.

ఢిల్లీలో చర్చలు

జనతా, కాంగ్రెసు (ఆ) పార్టీ నాయకులు హర్యానా, హిమాచల ప్రదేశ్లలో ఎన్నికల వ్యూహాన్ని పునః పరిశీలించినట్లు తెలిసింది. లోక్దళ్లో రాజీపరిణామాలను చాలా దృష్టిలో పెటుకున్నారు.

కుంభారాం, దేవీలాల్, బిజూ పట్నాయక్ను శ్రీ చరణ్ రద్దు చేస్తారని తారు శనివారం రాత్రే గ్రహించాడు. ఈ ఉభయ పార్టీల నాయకుల సమావేశం న్యూఢిల్లీలో ఆదివారంనాడు రెండు గంటలసేపు జరిగింది. శ్రీ చంద్రశేఖర్, శ్రీ శరద్ యాదవ్ హాజరయ్యారు. ఇంకా జనతా కార్యదర్శి శ్రీ హెగ్డే, కాంగ్రెసు (ఆ) కార్యదర్శులు శ్రీ ఉన్ని కృష్ణన్, శ్రీ వేదవ్రత పాటుకా, శ్రీమతి అంబికాసోని కూడా పాల్గొన్నారు.

సస్పెన్షన్ రద్దుకావడంతో పలువురు రాజకీయ నాయకులు లోక్దళ్, కాంగ్రెసు (ఆ) జనతాల మధ్య ఎన్నికల సర్దుబాట్లకై ప్రయత్నాలుప్రారంభించారు.

శ్రీయుతులు అర్స్, ప్రకాశ్ సింగ్ బాదల్ (అకాలీ) హరికృష్ణ సింగ్ సురజీత్ (క-మా) తిరుప్పూరి తాకూర్ జార్జి ఫెర్నాండెజ్ (లో) ఈ విషయమై చర్చలకు శ్రీ చంద్రశేఖర్ను కలుసుకున్నారు. శ్రీ అర్స్, శ్రీ బాదల్, శ్రీ సురజీత్ స్థానాల సర్దుబాటు గురించి శ్రీ చరణ్ సింగ్తో కూడా మాట్లాడారు. కాంగ్రెసు (ఇం) తో ముఖాముఖి పోటీలు వుండేటు చూడాలని వారి సంకల్పం.

చర్చల అనంతరం శ్రీ పవార్ బొంబాయి వెళ్లారు.

ఇళ్ళ సంతర్పణ జరగలేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19:

ప్రభుత్వ విచక్షణాధికారంగల కోటాకింద హౌసింగ్బోర్డు ఇళ్ళను ఎవరికీ కేటాయించలేదని బోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ పి. వి. పవిత్రన్ వివరించారు.

ప్రభుత్వ కోటా ఇళ్లను ఇష్టులైన వారికి "సంతర్పణ" చేయడంపై కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలపై వివరణ ఇస్తూ ప్రభుత్వ కోటాకింద కేటాయింపుకు మీ పేరు ఎంపిక చేసినట్టు లేఖలు మాత్రమే పంపామని ఆయన ఇక్కడ విలేఖరులకు చెప్పాడు.

ఇంటిని స్వాధీనం చేసుకోవడానికి కట్టవలసిన డబ్బు గురించి తెలిపే రెండవలేఖ పంపలేదని చెప్పారు. పదిశాతం కోటా ఇళ్ళు కేటాయింపును మంత్రివర్గం పునఃపరిశీలించే పరకు కేటాయింపును నిలిపివేస్తున్నట్లు శాసన సభలో ఉపముఖ్యమంత్రి చేసిన హామీ మేరకు కేటాయింపు ఆపేశామని తెలిపారు.

జంట నగరాలలో 4908 ఇళ్ళు కట్టగా అందులో ప్రభుత్వ కోటాకింద 486 ఇళ్లు రిజర్వ్ చేశారని, కాని వాటిలో 273 ఇళ్లు పటుకే కేటాయిస్తూ గృహనిర్మాణశాఖ కార్యదర్శి సిఫార్సు జాతీయ సంపారని అన్నారు.

వారికి బోర్డు పంపిన లేఖలలో ఆదాయం. వయస్సు సర్టిఫికేట్లు, ఇళ్ళు లేదనే సర్టిఫికేట్ సమర్పించాలని కోరామని చెప్పారు. వీరిలో 11 మంది దరఖాస్తులను సాంకేతిక కారణాల రిత్యా రద్దుచేశామని అన్నారు.

పదిశాతం ప్రభుత్వ కోటా ఇళ్ళలో సగంకూడా కేటాయించలేదని. ఇంకా ఐదుశాతం ఇళ్ళు మిగిలిపోయాయని తెలిపారు. ప్రభుత్వ కోటా కొత్తదికాదని, 1980 వరకు కోటా వుందింది, మళ్లీ 1981 లో పునరుద్ధరించారని అన్నారు.

ఇతర రాష్ట్రాలలో మన రాష్ట్రం మాదిరి లాటరీ డ్రా లేదని, అక్కడ అన్ని ఇళ్లను ప్రభుత్వ విచక్షణాధికారం కింద కేటాయిస్తున్నారని చెప్పారు.

ఇదిలా వుండగా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వివరణ ఇస్తూ, 1960 నుంచి 1975వరకు హౌసింగ్ బోర్డు ఇళ్ల అన్ని ప్రభుత్వ విచక్షణాధికారం ప్రకారమే కేటాయించారని చెప్పారు, 1977లో శ్రీ వెంగళరావు హయాంలో ఈ అధికారాన్ని పునరుద్ధరించి, ఇంతశాతం అని లేకుండా అపరిమిత విచక్షణాధికారంలో ఇళ్లు కేటాయించారని అన్నారు.

డా॥ చెన్నారెడ్డి హయాంలో బోర్డు నిబంధనను సవరించి, విచక్షణాధికారాలు పునరుద్ధరిస్తూ నిబంధనలు సవరించాలని ప్రభుత్వం 1981 జూన్లోనే నిర్ణయించిందని, పదిశాతం ఇళ్ల కేటాయింపు చివరి నిముషం నిర్ణయం కాదని అన్నారు.

దరఖాస్తు వుందా లేదా అనేది అప్రస్తుతమని. నిబంధనల ప్రకారం వుండేనే ఇళ్ళు కేటాయిస్తారని చెప్పారు. పక్షపాత ధోరణిగల కేటాయింపులేదని, 486 ఇళ్ళకు 223 మంది దరఖాస్తులే వచ్చినప్పుడు పక్షపాతానికి తావులేదని ఆప్రతినిధి చెప్పారు.

ఈ కోటా కింద కేటాయింపు జరగని 260 ఇళ్ల నిబంధనల మేరకు లాట్స్ లోకి వెళ్లాయని, అవి పెండింగ్ లిస్టులోకి వెడతాయని అన్నారు. కొందరు కేటాయింపుదారులు కూడా పదిరోజులలో నిబంధనలు పూర్తి చేయనందున వారి ఇళ్ళను కూడా పెండింగ్ లిస్టులో వారికి కేటాయించారని వివరించారు.

నిరాడంబరంగా వుండటానికే కొందరు మంత్రులు హౌసింగ్ బోర్డు ఇళ్లకోరారని ఆయన అన్నారు. కేటాయించిన ఇళ్ళను తప్పుడు సరిపత్రాలు వుంటే ఐదేళ్ల లోపల రద్దుచేయనున్నట్టు చెప్పారు.

ఇళ్ళు కేటాయింపులను సమీక్షించి, అర్హులకు మాత్రమే ఇళ్ళు కేటాయించేందుకు ఒక కమిటీ ఏర్పడుతుందని, ఇళ్ళ కేటాయింపులను సమీక్షించి, అర్హులకు మాత్రమే ఇళ్ళు కేటాయించేందుకు ఒక కమిటీ ఏర్పడుతుందని, ఇళ్ళ కేటాయింపులను సమీక్షించి, అర్హులకు మాత్రమే ఇళ్ళు కేటాయించేందుకు ఒక కమిటీ ఏర్పడుతుందని, ఇళ్ళ కేటాయింపులను సమీక్షించి, అర్హులకు మాత్రమే ఇళ్ళు కేటాయించేందుకు ఒక కమిటీ ఏర్పడుతుందని,

★ విల్ వాకీమేళం

ఒకే ఒక సంగీత సారథి (కండక్టరు) కింద 5 వేల మంది ఆర్కెస్ట్రా వాయించడం ఎప్పుడైనా చూశారా? క్రిసిసం విన్నారా? అమెరికాలోని విస్కాన్సిన్ మిల్ వాకీ నగరం ఐజాలో ఈ అరువేలమంది చెలాయించి సంగీతం ప్రారంభించారు. దుకాణాలలో పేర పాలు ఉడిగిపోయాయి, కార్లు, బస్సులు, స్కూటర్లు సంగీతానికి మైమరచి స్తంభించి పోయాయి. 1872 లో 987 మంది వాద్యగాళ్ళతో ఒక సంగీత సభ జరిగింది, మిల్ వాకీ మేళం ప్రపంచ రికార్డు స్థాపించింది.

★ విషాలతో మందులు

రష్యాలో పాములు, తేళ్ళను పేకరించి వాటి విషాలు సీసాలలో నింపి మందులుగా వాడుతున్నారు. సరాలు బలహీనతకి ఇవి బాగా పనిచేస్తాయట, ఈవిష జంతువులు కాటువేస్తే జంతువులకి మనుష్యులకి సరాలు పని చెయ్యవు. బ్రెయిన్ పనిచెయ్యదు, ఒకవేళ పనిచేసినాపనివలేలంగా పనిచేస్తుంది, మానవుల రక్తంలోని కొన్ని కణాల మీద ఈ విషాలు విపరీతంగా పని చేస్తాయి, వర్షాన మోతాదులలోవిషాన్ని ఇతర మందులతో కలిపి ప్రయోగిస్తే తలగాయాలు తగ్గిపోతాయి. సరాలకు బలం వస్తుంది.

★ బీరుకన్నా నీరు ప్రియం

ఒక సీసాడు నీరు ఖరీదు ఒక సీసాడు బీరు ఖరీదు కంటే ఎక్కువంటే ఎవరైనా నమ్మగలరా? నమ్మినా నమ్మకపోయినా వున్న మాట అది.

యుగోస్లావియాలోని మాంటెనెగ్రోలో ప్రకృతిసిద్ధమైన నీటి జగ్గలు 15 చోట వున్నాయి. వాటిలో నీటిని శాస్త్రజ్ఞులు పరిశోధించి, ఇందులో నాలుగింటిలో నీరు చాలా విశ్వలమైనదని, శ్రేష్ఠమైనదని నిర్ధారించారు. ఇంకేం, వ్యాపారము మొదలైంది. ఇళ్ళమ జర్మనీ, ఇరాక్, అల్జీరియా, లిబియాదేశాలు ఈ నీటి సీసాలు కొన్నించుకుంటున్నాయి.

మ్యూనిక్లో ఒక సీసా బీరు 20 పీనార్లకి అమ్ముతారు. బీరు అక్కడ ఇంతకన్నా చౌగ్గా దొరకుతోంది. త్వరలోనే ఇక్కడ పరిశ్రమ స్థాయిలో సీసాల్లో నీరు నింపే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

రాయలసీమ ప్రత్యేకానుబంధం

విడుదల చేయబడును

ఈ ప్రత్యేకానుబంధంలో రాయలసీమ చరిత్ర, సంస్కృతి, పరిశ్రమలు, మొదలయిన విషయాల మీద పర్యుము

ముత్తలూరుపాడులో హరిజన కాలనీకి శంకుస్థాపన

కడప, ఏప్రిల్ 19:

డా. అంబేద్కర్ 91 వ జన్మదినోత్సవం కార్యక్రమాలలో భాగంగా కడప సమితిలోని ముత్తలూరుపాడు గ్రామంలో రు. 3.28 లక్షల వ్యయంలో నిర్మిస్తున్న హరిజన కాలనీకి సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి ఇటీవల శంకుస్థాపన చేశారు. ప్రతి సమితిలో హరిజన కాలనీలను నిర్మించేందుకు ఏర్పాట్లు చేసినందుకు జిల్లా కలెక్టరు శ్రీ కె. బంగారును ఆయన కొనియాడారు.

రాష్ట్రంలోని నిర్దిష్ట వర్గాలవారికి వివిధ రకాల ఇళ్లనిర్మాణానికై ప్రభుత్వం రు. 40 కోట్లు మంజూరు చేసిందని మంత్రి చెప్పారు. ఈ కాలనీలలో కనీస సౌకర్యాలైన వీధి దీపాలు, మరుగుదొడ్లు, కమ్యూనిటీ హాలులు కల్పించాలని ఆయన కోరారు. మంచినీటి కొరతను గూర్చి ప్రస్తావిస్తూ రాయలసీమకు కృష్ణా గోదావరి నదీ జలాలు మంచినీరు చేయబడుతాయన్నారు.

సభకు అధ్యక్షత వహించిన కడప సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. చంద్రశేఖర రెడ్డి ప్రసంగిస్తూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకాలు వినియోగించుకునేందుకు హరిజనులు ముందుకు రావాలని కోరారు.

జిల్లాలో మంచినీటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కనీసం రు. 2 కోట్లు మంజూరు చేయాలని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు.

జిల్లాలో నీటి ఎద్దడి గల గ్రామాలలో గొట్టపు బావులు వేసేందుకు రు. 41 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపినందుకు కలక్టరు శ్రీ కె. బంగారు తెలియజేశారు. డా. అంబేద్కర్ జ్ఞాపకార్థంగా ప్రతి సమితిలో కనీసం ఒక కాలనీకి ఆయన పేరు పెడుతున్నారన్నారు.

డా. అంబేద్కర్ జయంతి సందర్భంగా హరిజనవాడలో సహపంక్తి విందు జరిగిందని, ఆర్థిక వెనుకబాటు వర్గాలకు మంజూరు చేయబడినాయని ఆయన చెప్పారు. జిల్లాలో 5200 ఇళ్ళు నిర్మించబడుతున్నాయన్నారు.

శ్రీ కె. ఓబులరెడ్డి (ఎం. పి) ప్రసంగిస్తూ ప్రధాని కొత్త 20 అంశాల కార్యక్రమం బలహీన వర్గాలకు వరప్రసాద మన్నారు. కలెక్టరు జిల్లాలో సంక్షేమ పథకాలను, ముఖ్యంగా గృహ నిర్మాణ కార్యక్రమాలు బాగా అమలు జరుపుతున్నారన్నారు. హరిజనులు శ్రీ ఒ. ఓబన్న, శ్రీ ఎస్. రాజన్న కూడా మాట్లాడుతూ మరికొన్ని పథకాలు చేపట్టాలని కోరారు.

శ్రీ కె. శివానందరెడ్డి (ఎం ఎల్ సి) డా. డి. ఎర్. రవీంద్రరెడ్డి (ఎం.ఎల్.ఎ.), మార్కెటింగ్ సొసైటి అధ్యక్షుడు శ్రీ జి. ఈశ్వర రెడ్డి కూడా మాటాడారు.

తొలుత బి. డి. వో. శ్రీ ఎన్. నరసింహారెడ్డి స్వాగతం చెపుతూ, కడప సమితిలో 150 ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. శ్రీ ఎం. నాగేశ్వర రెడ్డి వందన సమర్పణ చేశారు.

మంత్రి శ్రీ హయగ్రీవాచారి ఇక్కడకు రాగానే కలెక్టరు శ్రీ కె. బంగారు, జిల్లా అభివృద్ధి అధికారి (జి) డి. మందిరం, డిప్యూటి డెవలప్‌మెంట్ అధికారి శ్రీ సి. రామస్వామి, పార్లమెంటు సభ్యుడు, శాసన సభ్యులు, మండలి సభ్యులు స్వాగతం చెప్పారు. (కం)



తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం సమీపంలోని వెనలపూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ నృత్యఅకాడమీ అధ్యక్షులు—భారత కళాప్రపూర్ణ డా॥ నటరాజ రామకృష్ణ రామచంద్రపురం మున్సిపల్ ఛైర్మన్ శ్రీ శ్రీరాజా కాకర్ల పూడి రామచంద్రరాజ సన్మానిస్తున్న దృశ్యం.

'సమాజానికి ముంచుకు వస్తున్న ప్రమాదం': కోన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 19: సమాజాన్ని ప్రక్కదోవకు మళ్ళిస్తున్న పరిస్థితులు కొనసాగుతున్నాయని, దీని మూలంగా ప్రమాదం ముంచుకువస్తున్నందున ప్రజలు దీనిని గురించి పట్టించుకోవలసిన తరుణం ఆసన్నమైందని రాష్ట్ర ఆర్థిక, సమాచార శాఖల మంత్రి శ్రీ కోన ప్రభాకరరావు పేర్కొన్నారు.

విజయవాడ, ఈస్ట్ రోటరీక్లబ్ ఆధ్వర్యాన పౌరసంబంధాలగోష్ఠిని ప్రారంభిస్తూ సమాజంలో ప్రశాంతపరిస్థితులు నెలకొనేందుకు స్వచ్ఛందసంస్థలు ప్రజలకు తెలియజెప్పాలని ఆయన కోరారు. స్వచ్ఛంద సంస్థలు ప్రస్తుతం చేస్తున్న సేవ చాలదని, దాటిపైన మరింత వ్యూహాత్మకమైన వాస్తవత ఉన్నదని ఆయన అన్నారు.

ప్రతిపార్టీ మరొక పార్టీపై దుమ్ము కొట్టడానికి ప్రయత్నిస్తున్నాయని, పత్రికలు కూడా నిర్మాణాత్మకమైన విమర్శలను సామాజిక పరిస్థితులను ప్రతిబింబింపచేయడంలేదని ఆయన అన్నారు.

ఒక వ్యక్తిపైన ఆరోపణలను గూర్చి పదేపదే వ్రాస్తే, ప్రజలు దానినే నిజమని నమ్మే అవకాశం ఉన్నదని, అటువంటి స్థితి మూలంగా మామూలు నిర్వహణా యంత్రాంగంలో కూడా స్తబ్దత ఏర్పడుతున్నదని శ్రీ రావు పేర్కొన్నారు.

బడ్జెట్‌లో 55 నుంచి 65 శాతంపరకు నీటిపారుదల విద్యుచ్ఛక్తి రంగాలకు కేటాయించబడుతోంది. నీటివనరులను పూర్తిగా వినియోగించుకోవాలంటే వచ్చే 20ఏళ్ళలోరు. 5 వేలకోట్లు అవసరం. విద్యుచ్ఛక్తి డిమాండ్ పెరుగుతోంది. ఆస్పత్రులు చాలవు, వున్నవాటిల్లో సౌకర్యాలు చాలవు, రోడ్లు చాలవు, మంచినీటిసమస్య పరిష్కారం కాలేదు, విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి, ఉన్న సంస్థలకు భవనాలు, సౌకర్యాలు చాలవు, కడు పేదలకు రెండు పూట్లా ఇంత తిండైనా అందించగలగాలి, ఇంకా ఎన్నాళ్ళు వేచిఉండమని సామాన్యుడు ప్రశ్నిస్తున్నారు. సమాజంలో ప్రశాంత పరిస్థితి ఉంటే తప్ప సమస్యలు పరిష్కారంగావు. స్వచ్ఛంద సంస్థలు సమాజాన్ని సరియైన మార్గంలో నడిపించడానికి కృషి చేయాలి అని శ్రీ ప్రభాకరరావు ఉద్బోధించారు.

క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఎన్. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. శ్రీ అప్పన రాజగోపాలరావు స్వాగతం పలికారు. శ్రీ వి. ఉమామహేశ్వర రావు సమావేశ లక్ష్యాన్ని వివరించగా, శ్రీ ఐ. వెంకట్రావు క్లబ్ జిల్లా కార్యకలాపాలను వివరించారు.

శ్రీకాకుళం కౌన్సిల్ నుంచి ప్రతిపక్షం వాకౌట్

శ్రీకాకుళం, ఏప్రిల్ 19: శ్రీకాకుళం మునిసిపల్ కౌన్సిల్ యూ వెం 15వ తేదిన జరిగిన సాధారణ సమావేశంలో ప్రతిపక్షానికి చెందిన 13 మంది కౌన్సిలర్లు వాకౌట్ చేశారు. చైర్మన్ శ్రీ అంధవరపు వరం అధ్యక్షతవహించారు.

4వ అంశాల అజెండా సభకు సమర్పించారు. ఆ వెంటనే శ్రీ సత్యనారాయణ రాజు వర్గానికి చెందిన కౌన్సిలరు శ్రీ బి. ఎస్. శాస్త్రి మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశం పోలీసు కాల్పులలో జరగటం అవమానకరమని లోపికి వచ్చే సభ్యులను, ఇతరులను గేటు వద్ద ప్రశ్నించడం, నిలుపుచేయడం, ప్రజాస్వామ్య విరుద్ధమని విరమన తెలిపారు.

గత సమావేశంలో కొట్లాట జరిగిన దృష్ట్యా గూడచారి శాఖ నివేదికపై శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు వచ్చారని చైర్మన్ శ్రీ వరం అన్నారు.

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యిటువంటి బందోబస్తు అవసరమని శాసన సభ్యుడు, కౌన్సిలర్ శ్రీ చల్లా లక్ష్మీనారాయణ అన్నారు. తమ అభ్యంతరాన్ని చైర్మన్ ఆమోదించనందుకు ప్రజా ప్రతినిధుల సమావేశానికి పోలీసు కావలా ఉన్నందుకు నిరసనగా వైస్ చైర్మన్ శ్రీ మాటూరు కృష్ణారావు, మాజీ చైర్మన్ శ్రీ ఐ. వెంకట్రావుతో సహా శ్రీ రాజు వర్గానికి చెందిన కౌన్సిలర్లు నిరసన తెలుపుతూ వాకౌట్ చేశారు.

ప్రతిపక్షం లేకపోవడంతో ఇంచుమించు ఏ అంశం మీదా చర్చలు జరగలేదు. మొత్తం 45 అంశాల మీద కూడా ఏకగ్రీవంగా నిర్ణయాలు తీసుకున్నారు. మొదటి మూడు అంశాలు పూర్తి అయిన తరువాత చైర్మన్ శ్రీ వరం తన ఆఫీసు గదిలోకి వెడుతూ కవు న్సిలర్ శ్రీ అప్పల సూర్యనారాయణకు చైర్మన్ స్థానంలో ఉండిపోమ్మనాలు నమోదు చేసే బాధ్యత అప్పగించారు. (కం)

బస్సు, ట్రక్కు ఢీ: నలుగురి మృతి

మీరట్, ఏప్రిల్ 19:

మీరట్-ఢిల్లీ రహదారిపైన ఇవలికి 30 కిలోమీటర్ల దూరంలోకల దుహాయ్ సమీపంలో ఒక రోడ్ వేస్ బస్సు బస్సు ఢీ కొని నలుగురు మరణించారు. మరో 24 మంది గాయపడ్డారు.

ఎలకుర్తి హవేలీలో ఎన్. ఎస్. ఎస్. శిబిరం

వరంగల్, ఏప్రిల్ 19:

జాతీయసేవా కార్యక్రమ శిబిరంలో పాల్గొనే విద్యార్థులు ఇంహిన వర్గాల వారు ఇండ్లను సందర్శించి వారికి పారిశుధ్యాన్ని, కుటుంబ నియంత్రణ గూర్చి, న్యాయ సంహాలను ఇవ్వాలని హనుమకొండ సమితి అధ్యక్షులు శ్రీ అసోద రాజయ్య ఉద్బోధించారు.

వరంగల్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ వారిచే మూడురోజుల పాటు జరిగిన జాతీయ సేవా కార్యక్రమాన్ని ఎలకుర్తి హవేలీ గ్రామంలో సమితి అధ్యక్షులు శ్రీ రాజయ్య ప్రారంభిస్తూ లోగడ ప్రభుత్వంచే ఇవ్వబడ్డ ఇండ్ల స్థలాల్లో హరిజనులకు సేమీ పక్కా ఇండ్లను నిర్మించి ఇంకా దినుండి గ్రామానికి వచ్చేందుకు నాలుగు కిలోమీటర్ల రోడును బాడురోడ్డుగా మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

గతంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాక, జిల్లాస్థాయిలో అత్యుత్తమ గ్రామంగా గుర్తింపు పొందిన ఎలకుర్తి హవేలీ గ్రామంలో మహిళా మండలి, సకల వైద్యశాల, గ్రామ పంచాయితీ భవనంలోని అదనపు గది నిర్మాణం అసంపూర్ణంగా నిలిచి పోయిందనీ, దాన్ని పూర్తిచేసేందుకు అవసరమైన నిధులను సమితి అధ్యక్షులు కేటాయించాలని సర్పంచ్ శ్రీ శంకరరావు కోరారు. గత రెండు మూడేండ్లుగా వ్యవసాయిక రంగంలో నష్టపోయిన తమ గ్రామాన్ని తిరిగి అభివృద్ధి పరచుకుంటామని ఆయన తెలియజేశారు.

మారుమూల గ్రామంలో వైతం తాము కార్యక్రమాలని చేపట్టాలనుకున్నారు కాబట్టి తదితర సౌకర్యాల ఇబ్బందుల వలన దగ్గర్లో వున్న, బస్ సౌకర్యం గల ఈ గ్రామాన్ని ఎన్నుకోవలసి వచ్చిందని శిబిరం కార్యక్రమ అధికారి శ్రీ భూంరెడ్డి తెలియచేశారు.

జాతీయ సేవా కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తులు తాము చేపట్టిన పనులను సంపూర్ణంగా నెరవేర్చితే బాగుంటుందనీ, లేకపోతే అసంపూర్ణత అనే మాయని మచ్చగా మిగులుతుందనీ బి. డి. ఓ శ్రీ మల్లయ్య పేర్కొంటూ తాము చేపట్టిన ఒక నివేదికను సమర్పించినచో అవి అగకుండా కృషి చేస్తామని శిబిర నిర్వాహకులకు హామీ ఇచ్చారు.

ఈ సమావేశానికి బి. డి. ఓ శ్రీ మల్లయ్య అధ్యక్షతవహించారు. శిబిర అధికారి శ్రీ భూంరెడ్డి వందనసమర్పణ చేశారు.

యువతులు అశోక్ బాబు, వై. పద్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి ఈ సమావేశంలో ప్రసంగించారు. (హి. స.)

ANDHRA PRADESH HEAVY MACHINERY AND ENGINEERING LTD.

Governorpet, Vijayawada-520 002 (Subsidiary of A.P. State Industrial Development Corporation of Andhra Pradesh Limited)

పైజాగ్‌లో మా పనులజరుగుతాయి. ఈ దిగువ తెలియజేయబడిన ఉద్యోగములకు, వుత్సాహవంతులైన యువకులైన ప్రతిభావంతులైన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

వ.నెం.	వుద్యోగం పేరు	జీతం స్కేలు	జీతపు స్కేలుపై వేతనము	ఖాళీ సంఖ్య	SC/ST/BC/OC లకు రిజర్వేషనులు	కనీస వయోపరిమితి	అర్హతలు	మీకు ఆసంతృప్తము
1	2	3	4	5	6	7	8	9
1.	డిప్యూటీ జనరల్ మేనేజర్	రు. 1850—100—2450	రు. 2736.50	1 నం.	OC 1 No.	45సం.	బి.ఇ. (మెకానికల్)	16సం.
2.	ఇంజినీర్ (ప్రొబేషన్)	రు. 950—40—1350—50—1550	రు. 1579.00	2 నం.	SC 2 Nos	38సం.	బి.ఇ. (మెకానికల్)/ ఎల్.ఎం.ఇ.	5సం. 11సం.
3.	ఇంజినీర్ (స్ట్రక్చరల్ డిజైన్స్)	రు. 950—40—1350—50—1550	రు. 1579.00	2 నం.		38సం.	బి.ఇ. (మెకానికల్)/ సివిల్/స్ట్రక్చరల్	5సం.
4.	ఇంజినీర్ (సబ్‌కాంట్రాక్ట్స్)	రు. 950—40—1350—50—1550	రు. 1579.00	1 నం.	OC 3 Nos ST 1 No.	38సం.	బి.ఇ. (మెకానికల్)/ ఎల్.ఎం.ఇ.	5సం. 11సం.
5.	డిప్యూటీ మేనేజర్ (అకౌంట్సు)	రు. 950—40—1350—50—1550	రు. 1579.00	1 నం.	BCA 1 No.	38సం.	బి.కామ్ అండ్ ఎ.సి.ఎ.	3సం.
6.	డిప్యూటీ మేనేజర్ (పర్చేస్)	రు. 950—40—1350—50—1550	రు. 1579.00	1 నం.		38సం.	బి.ఇ. (మెకానికల్)/ కెమికల్ / ఎలక్ట్రికల్	5సం.
7.	పర్సనల్ ఆఫీసర్	రు. 750—30—990—40—1150	రు. 1302.25	1 నం.	SC 3 Nos ST 1 No. BCA 1 No. BCB 2 Nos BCC 1 No. BCD 1 No. OC 4 Nos	35సం.	పోస్టుగ్రాడ్యుయేట్ ఇన్ పర్సనల్ మేనేజిమెంటు	5సంలు
8.	సూపర్‌వైజర్ (ప్రొబేషన్)	రు. 750—30—990—40—1150	రు. 1302.25	5 నం.		35సం.	బి.ఇ. (మెకానికల్)/ ఎల్.ఎం.ఇ.	8సం. 2సం. 8సం.
9.	సూపర్‌వైజర్ (ఇన్‌స్పెక్షన్)	రు. 750—30—990—40—1150	రు. 1302.25	3 నం.		35సం.	బి.ఇ. (మెకానికల్) ఎల్.ఎం.ఇ.	2సం. 8సం.
10.	సూపర్‌వైజర్ (డిజైన్స్)	రు. 750—30—990—40—1150	రు. 1302.25	2 నం.		35సం.	బి.ఇ.(మెకానికల్)/సివిల్/స్ట్రక్చరల్ లేదా ఎల్.ఎం.ఇ.	2సం. 8సం.
11.	సూపర్‌వైజర్ (మెటీరియల్ ప్లానింగ్)	రు. 750—30—990—40—1150	రు. 1302.25	1 నం.		35సం.	బి.ఇ. (మెకానికల్)/ ఎల్.ఎం.ఇ.	2సం. 8సం.
12.	అసిస్టెంటు సెక్యూరిటీ ఆఫీసర్,	రు. 600—25—750—30—900	రు. 1052.50	1 నం.	SC 6 Nos ST 2 No. BC.A 3 No. BC.B 3 Nos BC.D 2 Nos BC.C 1 No. OC 14 Nos	35సం.	గ్రాడ్యుయేట్	12సం.
13.	సూపర్‌వైజర్ (ప్రొబేషన్)	రు. 600—25—750—30—900	రు. 1052.50	15నం.		30సం.	ఎల్.ఎం.ఇ.	5సం.
14.	సూపర్‌వైజర్ (మెటీరియల్ ప్లానింగ్)	రు. 600—25—750—30—900	రు. 1052.50	1 నం.		30సం.	ఎల్.ఎం.ఇ./ఎల్.ఇ.ఇ.	5సం.
15.	సూపర్‌వైజర్ (సబ్‌కాంట్రాక్ట్స్)	రు. 600—25—750—30—900	రు. 1052.50	6 నం.		30సం.	ఎల్.ఎం.ఇ.	5సం.
16.	ఇన్‌స్పెక్టర్/ రేడియోగ్రాఫర్	రు. 600—25—750—30—900	రు. 1052.50	8 నం.		30సం.	ఎల్.ఎం.ఇ.	5సం.
17.	అకౌంటెంట్స్	రు. 430—20—650—25—800	రు. 769.45	4 నం.	SC 3Nos ST 1No BC.A 1No. BC.B 1No. OC 3Nos	30సం.	బి.కామ్	8సం.
18.	పర్చేస్ అసిస్టెంట్స్	రు. 430—20—650—25—804	రు. 769.45	2 నం.		30సం.	గ్రాడ్యుయేట్	8సం.
19.	సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్లు	రు. 430—20—650—25—804	రు. 769.45	8 నం.		30సం.	గ్రాడ్యుయేట్	8సం.
20.	డ్రాఫ్ట్స్‌మెన్	రు. 320—15—485—ఇబి—16—647	రు. 649.00	10 నం.	SC 8No. ST 3No. BCA 5 Nos BC.B 4 Nos C 1 No. D 1 No. OC 34Nos	30సం.	ఐ.టి.ఐ. డ్రాఫ్ట్స్‌మెన్ మెకానికల్—సివిల్	6నుండి 9సం.
21.	వర్క్‌మెన్ గ్రేడు V	రు. 320—15—485—ఇబి—16—647	రు. 649.00	50 నం.		30సం.	ఐ.టి.ఐ. వెల్డర్	6నుండి 9సం.
22.	వర్క్‌మెన్ గ్రేడు IV	రు. 260—12—494—ఇబి—15—509	రు. 546.41			30సం.	ఫిట్టర్	9సం.
23.	స్టోర్‌కీపర్స్	రు. 260—12—350—ఇబి—15—485	రు. 485.35	5 నం.	ST 1No. BC.A 1No. BC.C 1No. OC 2Nos	30సం.	గ్రాడ్యుయేట్	2నుండి 5సం.ల

కృష్ణా జిల్లా, మైలవరం తాలూకా, కొండపల్లి (విజయవాడ) వద్ద మా పనుల నిమిత్తం కావలసిన సిబ్బంది

24.	మేనేజర్ (పాల్యూషన్ కంట్రోలు)	రు. 1350—50—1550—60—1910	రు. 2236.50	2 నం.	ST 1No. SC 1No. BC.A 1No. OC 1No.	45సం.	బి.ఇ.(ఎన్విరాన్‌మెంట్‌ల్)/ కెమికల్	8సం.
25.	మేనేజర్ (పర్సనల్)	రు. 1350—50—1550—60—1910	రు. 2236.60	1 నం.		45సం.	పోస్టుగ్రాడ్యుయేట్ ఇన్ పర్సనల్ మేనేజిమెంటు/ లేబర్ వెల్ఫేర్/బిజినెస్ అడ్మిని స్ట్రేషన్.	11సం.
26.	మేనేజర్ (ప్లాంటు)	రు. 1350—50—1550—60—1914	రు. 2236.50	1 నం.		45సం.	బి.ఇ.(మెకానికల్)	8 సం.
27.	ఇంజినీర్ (మెయింటెనెన్స్)	రు. 950—40—1350—50—1550	రు. 1579.00	1 నం.	SC 2Nos.	38సం.	బి.ఇ.(మెకానికల్)/ ఎల్.ఎం.ఇ.	5సం. 8సం.
28.	ఇంజినీర్ (డిజైన్)	రు. 950—40—1350—50—1550	రు. 1579.00	1 నం.	ST 1 No. BC.A 1 No. BC.B 1 No. BC.C 1 No. BC.D 1 No. OC 2 Nos.	38సం.	బి.ఇ.(మెకానికల్)	5సం.
29.	ఇంజినీర్ (ఎస్టిమేట్)	రు. 950—40—1350—50—1550	రు. 1579.00	1 నం.		38సం.	బి.ఇ. (మెకానికల్)	5సం.
30.	ఇంజినీర్ (ఇన్‌స్పెక్షన్)	రు. 950—40—1350—50—1550	రు. 1579.00	1 నం.		38సం.	బి.ఇ.(మెకానికల్)/ ఎల్.ఎం.ఇ.	5సం. 11సం.
31.	ఇంజినీర్ (మాన్యుఫాక్చరింగ్)	రు. 950—40—1350—50—1550	రు. 1579.00	4 నం.		38సం.	బి.ఇ. మెకానికల్)/ ఎల్.ఎం.ఇ.	5సం. 11సం.
32.	డిప్యూటీ మేనేజర్ (అకౌంట్స్)	రు. 950—40—1350—50—1550	రు. 1579.00	2 నం.		38సం.	బి.కామ్ సి.ఎ.సి.	3సం.
33.	సూపర్‌వైజర్ (ఎలక్ట్రానిక్స్)	రు. 750—30—990—40—1150	రు. 1302.25	2 నం.	SC 1 No. OC 1 No.	35సం.	బి.ఇ.(ఎలక్ట్రానిక్స్)	2సం.
34.	ఇంజినీర్ (బాయిలర్స్)	రు...		15 నం.		28సం.	బి.ఇ.(మెకానికల్ కెమికల్—ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్)	
35.	అసిస్టెంటు అకౌంట్స్ ఆఫీసర్,	రు. 600—25—750—30—900	రు. 1052.50	1 నం.	OC 1 No.	30సం.	గ్రాడ్యుయేట్ & సి.ఎ. లేదా ఐ.సి.డబ్ల్యు.ఎ. ఇంటర్మీడియేట్ సర్టిఫికెట్	9సం.
36.	సూపర్‌వైజర్(సివిల్)	రు. 600—25—750—30—900	రు. 1052.50	1 నం.	SC 1 No. BC.A 1 No. BC.B 1 No. BC.D 1 No. OC 3Nos.	30సం.	సివిల్ ఎం.ఇ.	6సం.
37.	సూపర్‌వైజర్ (మెయింటెనెన్స్ మెకానికల్)	రు. 600—25—750—30—900	రు. 1052.50	3 నం.		30సం.	ఎల్.ఎం.ఇ.	6సం.
38.	పర్సనల్ అసిస్టెంట్సు	రు. 600—25—750—30—900	రు. 1052.50	3 నం.		35సం.	గ్రాడ్యుయేట్ మరియు షార్ట్‌హ్యాండ్, టైపింగ్, షార్ట్ హ్యాండ్	8సం.
39.	మెషినిస్ట్	రు. 320—15—485—ఇబి—18—647	రు. 649.50	10 నం.	OC 6Nos. SC 1No. ST 1No. BC.A 1 No. BC.B 1 No.	35సం.	ఐ.టి.ఐ. టర్నర్/ మెషినిస్ట్	9సం
40.	బెలిపోస్ ఆపరేటర్—కం—టైపిస్ట్	రు. 250—10—490	రు. 526.25	1 నం.	OC 1No.	28సం.	గ్రాడ్యుయేట్	

సీరియల్ నెం. 1

అభ్యర్థులు వైజాగ్ స్టీల్ ప్లాంటు ఫ్యాబ్రికేషన్ మరియు ఎరెక్షన్ పనులకు బాధ్యత వహించవలెను నాయకత్వ లక్షణాలు గలిగి, చక్కని పారిశ్రామిక సంబంధాలు నెలకొల్పుటకు గాను వేర్పు వున్న వారికి ప్రాధాన్యత చూపబడును.

సీరియల్ నెం. 2

అభ్యర్థులు, పెర్సన్ ఇన్‌చార్జిగా బాధ్యతాయుతమైన పదవిలో పనిచేసి యుండవలెను. స్టీల్ స్ట్రక్చర్స్ ఫ్యాబ్రికేషన్, ఎరెక్షన్ పనులలో క్షుణ్ణంగా పరిచయము వుండవలెను. ఇన్‌స్పెక్షన్ మెథడ్స్ బాగుగా తెలిసివుండవలెను. నూనర్వెయిరీ సిబ్బందికి మార్గదర్శకత్వం వహించి, పెద్ద సంఖ్యలో వర్కర్లను అజ్మాయిషీ చేయవలసి యుండును. ప్రెషర్ వెజల్స్ ఫ్యాబ్రికేషన్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత చూపబడును.

సీరియల్ నెం. 3

ఫ్యాక్టరీ బిల్డింగులకు స్టీల్ స్ట్రక్చర్లు తయారు చేయు, ఒక సంస్థ యొక్క డిజైన్ ఆఫీసులో అనుభవము. ఏ.ఎస్.ఎం.ఇ., టి.ఇ.ఎం.ఏ. మరియు బి.ఎస్ కోడ్స్‌లో పరిచయము వుండవలెను.

సీరియల్ నెం. 4

ఒక భారీ పరిశ్రమలో సివిల్— కంట్రాక్టు పనులలో అనుభవం వుండవలెను. ఆన్ లోడింగ్ పనులు, సెంట్రల్ ఎక్సైజ్ ఫార్మాలిటీస్, పద్ధతులు తప్పనిసరిగా తెలిసి యుండవలెను. ప్లానింగ్, సర్వేస్ మరియు స్టోర్స్‌లో అనుభవము అదనపు ప్రయోజనకారి కాగలదు.

సీరియల్ నెం. 5 మరియు 32

ఒక ఇంజినీరింగ్ పరిశ్రమలో, బడ్జెటరి కంట్రోలు అకౌంటింగ్‌లో అనుభవము, ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో వ్యవహారములు తప్పనిసరిగా తెలిసి యుండవలెను.

సీరియల్ నెం. 6

సర్వేస్ అండ్ స్టోర్స్ ప్లానింగ్‌తో కూడిన మెటీరియల్స్ మేనేజిమెంటులో అందులోనూ ప్రధానంగా ఇంజనీరింగ్ పరిశ్రమలో అనుభవము తప్పనిసరిగా వుండవలెను. దిగుమతులు, ఎగుమతులు వ్యవహారములు సెంట్రల్ ఎక్సైజ్ ఫార్మాలిటీస్ అన్ని క్షుణ్ణంగా తెలిసి యుండవలెను. సర్వేజ డిపార్టుమెంటును స్వయంగా నిర్వహించుటకు, ఈ డిపార్టుమెంటు చక్కగా పని చేయుటకు అవసరమైన పద్ధతులు, విధానాలు ప్రవేశపెట్ట గలిగియుండవలెను. ఇన్వెంటరి కంట్రోల్‌లో మంచి పరిజ్ఞానము వుండగలదు.

సీరియల్ నెం. 7

ఈ లైనులో మంచి అనుభవము వుండవలెను. తెలుగు తప్పనిసరిగా తెలిసియుండవలెను. న్యాయశాస్త్రములో డిగ్రీ వుండుట కోరదగినది. రిక్రూట్‌మెంటు, ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంటు, పారిశ్రామిక సంబంధాల నిర్వహణ, యూనియన్— మేనేజిమెంటు సంస్థలంబంధాల సంప్రదింపులు, వర్సనేల్ పాలసీస్ అమలు పర్యటన, ట్రాన్సుపోర్టు, మోకల్సు మొయింటెనెన్సు మొదలైనవి.

సీరియల్ నెం. 8

ఒక భారీ ఇంజినీరింగ్ పరిశ్రమలో అనుభవము తప్పనిసరిగా వుండవలెను. సివిల్ పనులయందు అత్యంత మేరకు వుత్పత్తి సాధించుటలో అన్ని షాప్ స్టోర్‌లంతోను కార్యతతో నిర్వహించుకొనుట పర్యా వుండి, స్టీల్ స్ట్రక్చర్ ఫ్యాబ్రికేషన్ మరియు ఎరెక్షన్ పనులలో అనుభవము కోరదగినది.

సీరియల్ నెం. 9

స్టీల్ స్ట్రక్చర్ల ఫ్యాబ్రికేషన్ పనులలో వివిధ ఇన్‌స్పెక్షన్ మెథడ్స్‌లోనూ, డిస్ట్రక్టివ్, అండ్ నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్, స్టాటిస్టికల్ క్వాలిటీ కంట్రోల్‌లో అధునాతన పద్ధతులు అనుభవము తప్పనిసరిగా వుండవలెను.

సీరియల్ నెం. 10

ఫ్యాబ్రికేటెడ్ స్టీల్ స్ట్రక్చర్ల తీపెయిరింగ్, డిజైన్‌లో అనుభవము ఉండి, ఎ.ఎస్.ఎం.ఇ. టి.ఇ. ఎం.ఏ., జి.ఎస్. అండ్ బి. ఎస్. కోడ్స్‌తో పరిచయము వుండవలెను.

సీరియల్ నెం. 11

ఒక భారీ ఇంజినీరింగ్ పరిశ్రమలో మెటీరియల్ ఇంజినీరింగ్ డిపార్టుమెంటులో అనుభవముండి మెటీరియల్ ప్లానింగ్ మరియు ఇన్వెంటరి కంట్రోల్ బాగుగా తెలిసియుండవలెను.

సీరియల్ నెం. 12

ఇండస్ట్రియల్ సెక్యూరిటీ / విజిలెన్స్ పనులలో అనుభవము తప్పనిసరిగా వుండవలెను. వాచ్ అండ్ వార్డు మరియు విజిలెన్స్ విధులను నిర్వహించుటలో, పర్యవేక్షణచేయగలిగి యుండవలెను. ఫైర్ ఫైటింగ్‌లో పరిజ్ఞానము తప్పనిసరిగా వుండవలెను. ఇండస్ట్రియల్ సెక్యూరిటి పద్ధతులు బాగుగా తెలిసియుండవలెను మాజీ సైనికులకు ప్రాధాన్యత చూపబడును.

సీరియల్ నెం. 13

ఒక ప్రసిద్ధ ఇంజినీరింగ్ పరిశ్రమలో స్టీల్ స్ట్రక్చర్స్ ఫ్యాబ్రికేషన్, ఎరెక్షన్ పనులలో అనుభవము వుండవలెను. సివిల్ పనులయందు లక్ష్యం మేరకు వుత్పత్తి సాధించుటలో షాప్‌లో ఏర్పడే అన్ని యిబ్బందులను ఎదుర్కొన గలిగి యుండవలెను.

సీరియల్ నెం. 14

ఒక భారీ ఇంజినీరింగ్ పరిశ్రమలో మెటీరియల్ ఇంజినీరింగ్ డిపార్టుమెంటులో అనుభవముండవలెను. మరియు మెటీరియల్ ప్లానింగ్, ఇన్వెంటరి కంట్రోల్‌లో పరిచయము వుండవలెను.

సీరియల్ నెం. 15

ఒక భారీ ఇంజినీరింగ్ పరిశ్రమలో నట్‌కాంట్రాక్ట్ పనులలో అనుభవము వుండవలెను. సెంట్రల్ ఎక్సైజ్ ఫార్మాలిటీస్, పద్ధతులు చక్కగా తెలిసియుండవలెను.

సీరియల్ నెం. 16

వాచ్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్‌లో అనుభవము తప్పనిసరిగా వుండవలెను.

సీరియల్ నెం. 17

పే బిల్సు, పి.ఎస్. స్టేట్‌మెంట్సు, ఇ.ఎస్.ఐ. రికార్డులు నిర్వహించడంలో అనుభవము వుండవలెను, లేదా ఒక ఇంజినీరింగ్ పరిశ్రమలో కాస్టింగ్ పనిలో అనుభవము వుండవలెను.

సీరియల్ నెం. 18 :

ఒక ఇంజినీరింగ్ పరిశ్రమలో పర్చేజ్ డిపార్టుమెంటులో అనుభవం తప్పనిసరిగా వుండవలెను.

సీరియల్ నెం. 19

ఇండస్ట్రియల్ సెక్యూరిటీ— విజిలెన్స్ కార్యకలాపాలలో అనుభవము వుండవలెను. వాచ్ అండ్ వాల్డు మరియు విజిలెన్స్ విధులను నిర్వహించుటలోనూ, పర్యవేక్షించుట తెలిసియుండవలెను. ఫైర్‌ఫైటింగ్‌లో పరిజ్ఞానము అవసరం కాగలదు. ఇండస్ట్రియల్ సెక్యూరిటీ విధులు బాగుగా తెలిసియుండవలెను.

సీరియల్ నెం. 20

కిచెంలో స్ట్రక్చరల్ డ్రాయింగులు తయారు చేయుటలో అనుభవము తప్పనిసరిగావుండవలెను

సీరియల్ నెం. 21 & 22

స్ట్రక్చరల్ ఫ్యాబ్రికేషన్‌లో అనుభవము వుండవలెను. ఎక్స్‌రే క్వాలిటి వెల్డింగ్‌లో అర్హతకలిగివుండుట ప్రాధాన్యత చూపబడును.

సీరియల్ నెం. 23

ఈ ఇంజినీరింగ్ పరిశ్రమలోని స్టోర్స్ విభాగంలో అనుభవము వుండుట తప్పనిసరి.

సీరియల్ నెం. 24

పాల్యూషన్ కంట్రోల్‌లో అనుభవము తప్పనిసరిగా వుండవలెను. ఏర్ పాల్యూషన్ కంట్రోల్, వాటర్ పాల్యూషన్ కంట్రోల్, సీవరేజ్ ట్రీట్‌మెంటు ప్లాంట్సు మొదలైన వానికి సంబంధించిన పరిజ్ఞానము కలవారికి ప్రాధాన్యత చూపబడును.

సీరియల్ నెం. 25

ఒక ప్రసిద్ధ సంస్థలో వర్సనేల్ డిపార్టుమెంటు ప్రధానాధికారిగా 3 సంవత్సరములకు తక్కువకాకుండా అనుభవము వుండవలెను. తెలుగు తెలిసియుండవలెను. వీరు రిక్రూట్‌మెంటు, ట్రైనింగ్, యూనియన్— మేనేజిమెంటు సంప్రదింపులు, వర్సనేల్ పాలసీల అమలు నర్పడం వంటి విధులకు బాధ్యత వహించవలెను.

సీరియల్ నెం. 26

సున్నితమైన యంత్రముల ఎరెక్షన్, కమిషనింగ్, రిపేర్స్, మెయింటనెన్సు పనులలోనూ, మెటీరియల్స్, ఎక్విప్‌మెంటు హాండ్లింగ్‌లో అనుభవము వుండవలెను. ఒక ప్రసిద్ధ ఇంజినీరింగ్ పరిశ్రమలోకనీసం 3 సంవత్సరములు మెయింటనెన్సు డిపార్టుమెంటు హెడ్‌గా పని చేసి యుండవలెను. ఎన్నికైన అభ్యర్థులు మెకానికల్ / ఎలెక్ట్రికల్ అండ్ సివిల్ మెయింటనెన్స్ సెక్షన్స్ ఇన్‌చార్జిగా వ్యవహరించవలెను. వివిధమెయింటనెన్స్ రీతులలోనూ మరియు బ్రేక్‌డౌన్ మెయింటనెన్స్, ప్రివెంటివ్ మెయింటనెన్స్ మొదలైన వానిలో క్షుణ్ణమైన పరిజ్ఞానము వుండవలెను. అధునాతన మెయింటనెన్సు పద్ధతులను ప్రవేశపెట్టి, యంత్రములు, పరికరములు చక్కగా పని చేయునట్లు చూడగలిగి యుండవలెను. మెషినరి, ఎక్విప్‌మెంటు కమిషనింగ్‌లోనూ, హైడ్రాలిక్ సిస్టమ్స్‌లోనూ, ఎలెక్ట్రిక్ అండ్ ఎలక్ట్రానిక్ సర్క్యూట్, అండ్ భారీయంత్రముల మెయింటనెన్సులోనూ అనుభవము అదనపు అర్హత కాగలదు.

సీరియల్ నెం. 27

సున్నితమైన మెషిన్ టూల్స్, క్రేన్స్, ఆటోమాటిక్ వెహికల్స్— హైడ్రాలిక్ మరియు న్యూమాటిక్ కంట్రోల్ సిస్టమ్ గల వానిని ఎరెక్షన్, కమిషనింగ్, రిపేర్లు, మెయింటనెన్సులో అనుభవము వుండవలెను. స్పేర్ పార్ట్స్ ప్లానింగ్, ప్రొక్యూర్‌మెంటు, స్టోరింగ్ మొ. తప్పనిసరిగా తెలిసి యుండవలెను. 110 నుండి 160 ఎం.ఎం. హొరిజాంటల్ బోరింగ్ యంత్రములు, 6 ఎం.ఎం. స్ట్రోక్ ప్లానింగ్ యంత్రములు, 4.5 ఎం.ఎం. వి. టి. బి. మొదలైన భారీయంత్రముల మెయింటనెన్సులో అనుభవము గల వారికి ప్రాధాన్యతచూపబడును.

సీరియల్ నెం. 28

కన్వేయర్స్, చెయిన్ కన్వేయర్స్, పాపులేషన్ మొదలైన మెటీరియల్ హాండ్లింగ్ ఎక్విప్‌మెంటు తయారు చేయు సంస్థలో డిజైన్ ఆఫీసునందు. అనుభవము వుండవలెను. కోల్ హాండ్లింగ్, వోర్ హాండ్లింగ్‌పద్ధతుల డిజైన్‌లో అనుభవము గల వారికి ప్రాధాన్యత గలదు.

సీరియల్ నెం. 29

మల్టీ ప్రొడక్ట్ ఆర్గనైజేషన్ యొక్క వివిధ ప్రొడక్టుల వుత్పత్తి ఖర్చుల అంచనాలు చేయుటలోనూ అనుభవముతోపాటు లేబర్ అండ్ మెటీరియల్ కాస్ట్ స్టిమేషన్, మెషిన్ పవర్ రేట్స్, కంప్యూటేషన్ అప్ టోకన్ హెడ్స్, కాస్ట్ అకౌంటింగ్ మొదలైనవి తప్పనిసరిగా తెలిసి యుండవలెను. సూపర్‌వయిజరిసిబ్బందికి మార్గదర్శకత్వం వహించగలిగి యుండవలెను.

సీరియల్ నెం. 30

పెద్ద మెషిన్‌షాప్‌లో వుపయోగించు భారీ యంత్రముల వివిధ ఇన్‌స్పెక్షన్ విధానాలు, హైడ్రాలిక్ పవర్ ఫ్యాబ్రికేషన్, డిస్ట్రక్టివ్ అండ్ నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్, స్టాటిస్టికల్ కంట్రోల్‌లో ఆధునిక పద్ధతులు తప్పనిసరిగా తెలిసి యుండవలెను. ఒక ఇంజినీరింగ్ పరిశ్రమలో క్వాలిటికంట్రోలు సెక్షన్‌లోనూ, మెటీరియల్ టెస్టింగ్ లేబరేటరీలోనూ ఇన్‌చార్జిగా పని చేసి యుండవలెను.

సీరియల్ నెం. 31

ఇంజినీరింగ్ ఇండస్ట్రీ / మెషిన్‌టూల్ ప్లాంటులో అనుభవము వుండి, సివిల్ పనులయందు షాప్ ఫ్లోర్ సమస్యలన్నింటిని బాధ్యతతో పరిష్కరించి, లక్ష్యం మేరకు వుత్పత్తి సాధించ గల నేర్పు వుండవలెను. వివిధ మెషిన్ షాప్ ప్రాక్టీసెస్, గేజెస్, జిగ్స్, ఫిక్చర్స్ మెయింటనెన్సు తప్పనిసరిగా తెలిసియుండవలెను. ఎలక్ట్రానిక్ కంట్రోల్‌లో యంత్ర నిర్మాణాలలో అనుభవము తప్పనిసరిగా వుండవలెను. సి.ఎన్.సి. విధానాలు బాగుగా తెలిసియుండవలెను.

సీరియల్ నెం. 33 :

ఎలక్ట్రానిక్స్ కంట్రోల్ గల యంత్రములు మెయింటెనెన్స్‌లో అనుభవం తప్పనిసరిగా వుండవలెను. సి.ఎన్.సి. సిస్టమ్స్‌తో మంచి పరిచయం వుండవలెను.

సీరియల్ నెం. 34

వీరు 24 నెలల శిక్షణను పొందవలెను. శిక్షణ కాలంలో నెలకు రు. 900 నికర మొత్తం వంతున స్టయిపండు యివ్వబడును. శిక్షణ పూర్తయిన పిదప, యోగ్యులుగా నిర్ణయించబడిన వారిని రు. 750—30—990—40—1150—మరియు అనుమతించబడు అలవెన్సులలో మొత్తం రు.1302.25ల పై పోస్టింగ్ గ్రేడులోనికి కంపెనీ రెగులర్ రోల్స్‌లోనికి తీసుకొనబడెదరు. శిక్షణ కాలము కాకుండా 5 సంవత్సరములు కంపెనీలో పని చేయగలమని ఒక అగ్రిమెంటు ప్రాసి యివ్వవలెను.

ఇంజినీరింగ్‌లో పోస్టు గ్రాడ్యుయేట్స్‌కు నెలనెరి స్టయిపండు రు. 950 లు వంతున శిక్షణకాలంలో చెల్లించబడి, దరిమిలా రెండు సంవత్సరముల శిక్షణ అనంతరము వారిని గ్రేడు రు.750— 30—990—40—1150లో రు. 810 మూల వేతనము పై నియమించెదరు.

సీరియల్ నెం. 35

పే బిల్సు, పి.ఎస్. స్టేట్‌మెంట్సు, ఇ.ఎస్.ఐ. రికార్డులు బిల్సు తయారు చేయుటలో అనుభవము వుండి, వివిధ అకౌంటు వుస్తకములు నిర్వహించుట తెలిసి యుండవలెను. లేదా ప్రసిద్ధ ఇంజినీరింగ్ పరిశ్రమలో కాస్టింగ్ పని తెలిసియుండవలెను.

సీరియల్ నెం. 36

ఫ్యాక్టరీ భవనముల నిర్మాణములో అనుభవము తప్పనిసరిగా వుండవలెను.

సీరియల్ నెం. 37

ట్రాన్స్‌పోర్టు మోకల్సు, క్రేన్ మొదలైనవి మెయింటనెన్సులో అనుభవము వుండవలెను.

సీరియల్ నెం. 38

టెలెక్స్ ఆపరేట్ చేయుట తప్పనిసరిగా తెలిసియుండవలెను. ప్రసిద్ధ సంస్థలో ఒక సీనియర్ ఎగ్జిక్యూటివ్‌కు పి. పి. గా కనీసం 4 సంవత్సరములు పని చేసిన అనుభవం వుండవలెను.

సీరియల్ నెం. 39

వర్టికల్ బోరింగ్ మెషిన్— టేబుల్ డయామీటర్ 4.5 మీటర్లు వరకు లేదా హొరిజాంటల్ బోరింగ్ మెషిన్ స్పిండిల్ డయా మీటరు 160 ఎం.ఎం. వరకు ఆపరేట్ చేయుటలో అనుభవము తప్పనిసరిగా వుండవలెను.

సీరియల్ నెం. 40

రిసన్సిబిల్‌గా పని చేసియుండి, పి.బి.ఎక్స్ టెలిఫోన్ సిస్టమ్: తెలిసి యుండవలెను. ఇంగ్లీషు ధారాళంగా మాట్లాడగలిగి యుండవలెను.

నడలింపులు :

(i) షెడ్యూలు కులములు / షెడ్యూలు తెగల అభ్యర్థులకు వయోపరిమితి 5 సంవత్సరములు.

(ii) హెచ్చు విద్యార్హతలు వుండి, ప్రతిభ గల అభ్యర్థుల విషయంలో హెచ్చు ప్రారంభ వేతనంతోపాటు వయసు, అర్హతల విషయంలో కూడా సడలింపులు అనుమతించబడును.

షరా :

జీతంతోపాటు ప్రతి వుద్యోగానికి డి.పి., హెచ్.ఆర్. ఏ., కన్వేయన్స్ అలవెన్సు, ప్రావిడెంట్‌ఫండ్, గ్రాట్యుయిటీ, మెడికల్ బెనిఫిట్స్ / ఇ.ఎస్.ఐ., లీవ్ ఎన్‌కాష్‌మెంటు, ఎల్.టి.సి., మొదలైన సౌకర్యములు కంపెనీ నిబంధనల మేరకు వుండగలవు.

వయసు, కులము, అర్హతలు, ఎస్.ఎస్.సి. నుండి వుత్తీర్ణులైన పరీక్షలు, సంవత్సరం, లభించిన మార్కులు, అనుభవము, నిర్వహించిన వుద్యోగాలు, హోదాలు, ప్రస్తుతం ఎచ్చట వుద్యోగం చేస్తున్నది, నేరిన తేది, వదలిన తేది, ప్రస్తుతం వస్తున్న జీత బత్తెములు, కోరుతున్న వేతనము, స్వంత రాష్ట్రము, జిల్లా మొదలైన పూర్తి వివరములతో సాధారణ కాగితముపై దరకాస్తులు వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, వారికి దాఖలు చేసుకొన వలెను. దరకాస్తులతోపాటు ఏ.సి. హెవీ మెషినరి అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్ పేర్న విజయవాడలో మార్చుకొనుటకు వీలుగా రు. 20 — విలువ గల(షె.కు— షె.తె.. వారు రు.2—50 లకు) క్రాస్ చేసిన పోస్టల్ ఆర్డరును జతపర్చవలెను. దరకాస్తులు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండిమూడు వారముల లోపు అందవలెను.

(సం.) ఆర్. పి. అగర్‌వాల్,
వైస్ చేర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్.

డా॥ బి ఆర్. అంబేద్కర్ 91 జన్మదినసందర్భమున కర్నూలులోని గృహనిర్మాణ శాఖమంత్రి శ్రీశేషశయనారెడ్డిగారిచే ఎస్‌సి., బిసి. కాల్పొరేషన్ ఇ. ఒ. యానాది గారిచే వికలాంగుల సంక్షేమ పథకం క్రింద వీకర్ సెక్షన్ వారికి ఆర్థిక సహాయం అందించు దృశ్యం.

అనంతపురంజిల్లా

జిల్లా కెమిస్ట్సు మరియు డ్రగ్గిస్ట్సు అసోషియేషన్

అనంతపురం జిల్లా కెమిస్ట్సు మరియు డ్రగ్గిస్ట్సు అసోసియేషన్ వారి మహాజనసభ అనంతపురం క్రొత్తపురి కన్యకాపరమేశ్వరీ కళ్యాణ మంటపమున యిటీవల డ్రగ్స్ ఇన్స్పెక్టరు శ్రీ యం. వెంకటరెడ్డి గారి అధ్యక్షతన జరిగెను.

డ్రగ్స్ ఇన్స్పెక్టరు శ్రీ యం. కోదండరామ్ గారు ఈ ఊరినుంచి బదిలీ అయిన సందర్భమున అయిన స్థానే వచ్చిన శ్రీ యం. వెంకటరెడ్డి గారిని, ఉభయులను సత్కరించిరి. తకులను సత్కరించినందులకు వారు తగినరీతిన సమాధానమిచ్చిరి. సభలో సర్వశ్రీ కె. వెంకయ్య, శ్రీ యస్. యస్. కృష్ణమూర్తి, కె. నాగరాజ్‌శెట్టి, యస్. క్రిషం రంగయ్య ప్రసంగించిరి.

కార్యదర్శి శ్రీ యస్.యస్. రంగయ్య వివేదిక చదివిరి. నూతన కార్యవర్గమును ఎన్నిక నేసిరి శ్రీ జి. వి. రామయ్య అసోసియేషన్ భవన నిర్మాణమునకు 5 సెంట్ల స్థలము ఉచితముగా యిచ్చెదమనిరి. శ్రీ ఎ. వి. నాయుడు రు. 5,116 భవన నిర్మాణమునకు విరాళము అంగీకరించిరి.

1) జి. వి. రామయ్య - అధ్యక్షులు 2) డి. వి. నాగమాణిక్యం - ఉపాధ్యక్షులు, 3) కె. ఆనంద్ - కార్యదర్శి. 4) కటా అనందం - కోశాధికారి. కొంతమంది డైరెక్టర్లను తీసుకొనిరి.

వార్షికోత్సవము

అనంతపురం, ఏప్రిల్ 19

లిటిల్ ఫ్లవర్ మాంటిసోరీ అండ్ ప్రయిమరీ ఇంగ్లీషు మీడియం స్కూలు వార్షికోత్సవం 6 వ తేదిన లలిత కళా పరిషత్‌లో వైభవంగా జరిగింది. ఎలుపురు తిల్లిదండ్రులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు శాంతిటాకీస్ ప్రొపైయిటర్ శ్రీ గిఱ్ఱం శ్రీరాములు అధ్యక్షత వహించారు.

జిల్లా పరిషత్ వైస్ చేర్మన్ శ్రీ ఐ. ఓబయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి, నేటి విద్యార్థుల కర్తవ్యాన్ని, తారిలో రావలసి మార్పు గురించి చక్కగా ఉపన్యసించారు.

అనంపురం శ్రీ కృష్ణదేవరాయయూనివర్శిటీ ప్రొఫెసర్ శ్రీ యస్. బ్రహ్మానందరావు విద్యార్థుల కర్తవ్యాన్నిగురించి తెలిపారు. స్థానిక న్యాయవాది శ్రీ యల్. కృష్ణారావు తల్లిదండ్రుల సహకారాన్ని, కర్తవ్యాన్ని గురించి వివరించారు.

అనంతపురం డివిజనల్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ శ్రీ కె. చంద్రమౌళి విద్యార్థులకు బహుమతులను పంచిపెట్టారు. పాఠశాల కరస్పాండెంటు శ్రీ ఎస్. ఆంజనేయులు అతిథులనూ, ప్రిన్సిపాలుగారిని దుశ్శాలువలతో సన్మానించారు.

ప్రారంభంలో కుమారి ఏ. ఆర్. నాగమణి అతిథులకూ, ఆహూతులకూ స్వాగతం పలికారు. ప్రిన్సిపాలు శ్రీ పి. వెంకటాచలంపాఠశాల వివేదికను చదివారు.

విద్యార్థులచే నృత్యములు. పాటికలు ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయినిశ్రీమతి పి. సరోజమ్మ వందన సమర్పణ చేశారు. జాతీయగీతముతో కార్యక్రమాలు పరిసమాప్తమైనవి.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవము

పెనుకొండ, ఏప్రిల్ 19:

పెనుకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని సభను ఏర్పాటు చేశారు. సభకు డాక్టర్ యం. రామయ్య అధ్యక్షత వహించి, ఇతరదేశాలు ముఖ్యంగా, అమెరికా, రష్యా తాయి ఆరోగ్య పద్ధతులు పెరగుటకేదానికి, మన దేశము పక్కు చేయు సదుపాయముల గురించి తెలిపారు. "యూనిసెఫ్" ద్వారా గ్రామీణ జనులకు మందులు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వాహనాల గురించి. ఆరోగ్య విషయములు గురించి, వ్యవసాయపు జబ్బులు, వాటి నివారణ గురించి. తాలూకా పౌర సంబంధశాఖాధికారి శ్రీ ఎ. శ్రీరామరెడ్డి. అనుపత్రి సిబ్బంది ఉపన్యసించారు. లాబ్ టెక్నీషియన్ శ్రీ జి. వెంకటరాముడు వందన సమర్పణ చేసినారు.

ఉరవకొండ రజక సంఘ కార్యవర్గం

ఉరవకొండ, ఏప్రిల్ 19

ఉరవకొండ తాలూకా శ్రీ మల్లేశ్వర రజక సహకారసంఘ సర్వసభ్య సమావేశం సహకార విస్తరణాధికారి శ్రీ జి. పంజీవ రాయుడు అధ్యక్షతన ఇటీవల జరిగింది.

ఈ క్రింది వారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

శ్రీ సి. రంగన్న అధ్యక్షుడు, శ్రీ శ్రీరాములు ఉపాధ్యక్షుడు శ్రీమంకన్న కార్యదర్శి. డైరెక్టరు శ్రీ పి. రాముడు, పి. ఓబులేసు. శ్రీ సూరి. శ్రీ కిష్టప్ప. శ్రీ రామన్న. శ్రీ ఎట్టిస్వామి, శ్రీ ఆంజనేయులు, శ్రీ సుంకన్న. శ్రీ వెంకటేసు. శ్రీ గుజ్జన్న, శ్రీ మల్లే సి. శ్రీ సుంకన్న.

విద్యావిధానంపై ఉపాధ్యాయుల సదస్సు

గుత్తి, ఏప్రిల్ 19

ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య వజన, ఇటీవల అనంతపురం ఉపాధ్యాయ భవన్‌లో జరిగిన ఉపాధ్యాయుల సదస్సుకు జిలా శాఖ అధ్యక్షులు శ్రీ పి. శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఎం. బాలకృష్ణమ్మ (ఎం.ఎల్.సి) సమాఖ్య రాష్ట్ర శాఖాధ్యక్షులు శ్రీ యు యన్ దాస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్య, ప్రభృతులు నేటి విద్యా విధానం, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రసంగించారు. రాయలసీమలో ఉపాధ్యాయ నియోజక వర్గం నుండి శాసన మండలికి జరుగనున్న ఎన్నికలలో పోటి చేస్తున్న శ్రీ రావం రెడ్డి వెంకటాముడికి తమ ఓట్లు వేసి గెలిపించవలసిందిగా వారు ఉపాధ్యాయులను కోరారు. దాదాపు 300 మంది ఉపాధ్యాయులు శ్రీ రావంరెడ్డి వెంకటాముడికి మద్దతు ప్రకటించారు. శ్రీ పాండురంగయ్య వందన సమర్పణ గావించారు. (కం)

గుత్తి తాలూకాలో యువజన ఇం. కాం. కార్యవర్గాల ఏర్పాటు

గుత్తి, ఏప్రిల్ 19

అనంతపురం జిల్లా యూత్ కాంగ్రెసు (ఐ) అధ్యక్షులు శ్రీ ఆర్. శ్రీనాథ్‌గౌడ్ ఇటీవల గుత్తి తాలూకాలో పర్యటించి యూత్ కాంగ్రెసు (ఐ) కార్యవర్గాలను ఏర్పాటుచేశారు.

గుత్తి సమితి కమిటికి అధ్యక్షుడుగా శ్రీయస్ రంగప్పచౌదరి, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. నాగన్నచౌదరి, శ్రీ కె. సర్దార్ ఖాన్. ప్రధాన కార్యదర్శులుగా సర్వశ్రీ టి. పి. నారాయణరెడ్డి. శ్రీ కె. ఆనందరావు. అగ్రెజింగ్ సెక్రటరీలుగా శ్రీ శ్రీరాములు. శ్రీ షేక్ షావలి, శ్రీ సంగప్ప సమితులయ్యారు (కం)

నూటికి నూరు పాళ్ళు పన్నుల వసూళ్ళు

ఐద్వేలు, ఏప్రిల్ 19

కిడపి జిల్లా రామమిళ్ళ పంచాయతి సమితిలోని ఐద్వేలు, పెరుమామిళ్ళ, గుడ్డట పల్లి మదికలాడిపల్లి, లుగు పెద్ద పంచాయతి లన్నింటిలో ఈ సంవత్సరం నూటికి నూరు పాళ్ళు యిళ్ళ పన్నులను వసూలు చేశారు. శ్రీ పరంధామ అన్నారు.

రాళ్ల విసురుడులో 7 గురు పోలీసులకు గాయాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:

ఒక స్థలాన్ని దురాక్రమణ చేసిన వారిని తొలగించబోయిన పోలీసులపై మూకలు రాళ్లు విసరగా 7 గురు పోలీసులు గాయపడ్డారు. ఇద్దరిని ఈ సందర్భంగా అరెస్టు చేశారు.

శిక్కులు కొందరు గురుద్వారా కట్టడానికి ఆ స్థలం ఆక్రమించారు. సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు ఉత్తరుపైన వారిని అక్కడినుంచి ఖాళీ చేయించడానికి పోలీసులు వెళ్ళారు. వారిపై గుంపు రాళ్లు విసిరింది.

9 బందిపోట్ల మరణం

పరిస్రీగంజ్, ఏప్రిల్ 19:

ఇక్కడికి 15 కిలో మీటర్ల దూరంలోని కెనేలీ గ్రామంలో గతరాత్రి గ్రామస్థులకు బందిపోట్లకు జరిగిన పోరాటంలో 9 మంది బందిపోటు దొంగలు మరణించారు.

కోపోద్రిక్తులైన గ్రామస్థులు లాటీలు, కత్తులు, తుపాకులు తీసుకొని బందిపోట్లను వెంటాడినారని. మొత్తం 9 మందిని పట్టుకొని కాల్చి చేసినట్లు తెలిసింది. బందిపోటు దొంగలు పారిపోతూ జరిపిన కాల్పులలో 15 మంది గ్రామస్థులు గాయపడగా అందులో ముగ్గురి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నది. గాయపడి వారిని స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు.

బందిపోటు దొంగలు సుమారు 100 రౌండ్ల కాల్పులు జరిపారు. మరణించిన వారంతా యువక బందిపోట్లే. వీరిపద్ద నుండి నాలుగు తుపాకులు, 200 టూటాంమ్ స్వాధీనం చేసుకొన్నారు.

బందిపోటు దేపీగంజ్ గ్రామంలో దొంగతనానికి చెయలు దేరినప్పుడు ఈ సంఘటన జరిగింది. (హి. స.)

ఎ. ఐ. సి. సి. సంయుక్త కార్యదర్శి ప్రొఫెసర్ అబిది

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:

ఎ. ఐ. సి. సి. సంయుక్త కార్యదర్శిగా ప్రొఫెసర్ ఎస్. ఇషియార్ అబిదిని కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి నియమించారు.

లార్సెన్ టోబ్రోకి పశ్చిమ జర్మనీ అవార్డు

హైదరాబాదు, ఏప్రిల్ 19:

ఈ నెల 21 నుండి 28 వరకు పశ్చిమ జర్మనీ హానోవరులో జరిగే సంతలో ప్రదర్శించబోయే లార్సన్ టోబ్రో కంపెనీ రెండు రకాల సి.డి. గేర్లకు "ఉత్తమ పరిశ్రమ డిజైన్" అవార్డు లభించింది. సాలిడ్ స్టేట్ ఎలక్ట్రానిక్ టైమర్ (ఇటి 50), మినినాక్ ట్రైనర్ కనెక్టర్ పీడు తయారు చేశారు. 4 ఏళ్ళ నుండి వరసగా ఈ కంపెనికి అవార్డులు లభిస్తూనే ఉన్నాయి.

వరంగల్లు సూపర్ బజార్‌లో చోరీ

వరంగల్, ఏప్రిల్ 19

వరంగల్లు సూపర్ బజారులో శనివారం రాత్రి దొంగతనం జరిగింది. దొంగలు కిటికీ చువ్వలు ఊడదీసి లోపల ప్రవేశించి దాదాపు 20 పేలు బరీడుచేసే దస్తులవాటిలు, చీరలు మున్నగునవి దొంగిలించారు.

సూపర్ బజారు అధ్యక్షులు ఈ విషయాన్ని తెలియజేశారు. ఇంకా లెక్కలు పూర్తి కాలేదని. నిష్ఠం ఇంతకన్నా ఎక్కువే ఉండవచ్చునని ఆయన చెప్పారు.

దొంగతనం జరిగినట్టు తెల్పగానే బల్వాడా పోలీసు సేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ నత్తిరెడి అధ్వర్యాన సబ

ఆంధ్రపత్రిక

శతవత్సర సంపుటప్రవేశ
సంపాదకుడు: 1938 – 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభి నామ సం. చైత్ర బహుళ ఏకాదశి
1982 వ సం. ఏప్రిల్ 20 మంగళవారం బహుళ ఏకాదశి వ. 9.29,
శతభిషం వ. 12.50, వర్జ్యం సా. 7.09 ల 8.44కు.
1982 వ సం. ఏప్రిల్ 21 బుధవారం బహుళ ద్వాదశి వ. 8.36,
పూ. భా. వ. 12.32 వర్జ్యం రా. 9.44 ల 11.16 కు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు ఫల మేయుకునికి వరాయణము పరమ ధర్మవథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ దుందుభినామ సం॥ చైత్ర బహుళ ఏకాదశి మంగళవారం

కర్ణాటకలో ఆందోళన

తమిళనాడులో తమిళభాష ప్రాముఖ్యాన్ని గురించి సందేహాలు ఏవీ అక్కరలేదు. ఆ రాష్ట్రంలో తమిళానికి చెప్పుకోతగిన గౌరవం లభిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుకీ, కర్ణాటకలో కన్నడానికీ ఇంతగౌరవం కాకపోయినా కనీసం ఉండతగిన గౌరవమయినా ఉన్నదా అన్నప్రశ్న ఉదయించక తప్పటంలేదు. ఆంధ్రప్రదేశ్ రాజధానిలో తెలుగు భాష స్థాయిఏమిటో అందరికీ తెలుసు. తెలియక పోతే తెలియాలి. ఇక కర్ణాటకలో కన్నడానికి న్యాయంగా రావలిసిన స్థానం రాక అక్కడ అల్లరులు చెలరేగాయని వార్తలు తెలుపుతున్నాయి. కర్ణాటకలోని పాఠశాలలో కన్నడానికి మొదటి స్థానం ఉండాలని గోకక్ సంఘంవారు తమ నివేదికలో సిఫారసు చేశారుట. ఆ సిఫారసు తగిన ఆదరణ పొందలేదని కొందరు ఆందోళన మొదలుపెట్టారు. వీరిలో సినిమా నటుడు శ్రీ రాజకుమార్ ప్రముఖులు. వీరి ఆందోళనకి వ్యతిరేకంగా శ్రీ భాన్ అనే పార్లమెంటు సభ్యుడు మరొక ఆందోళనని లేవదీశారుట. శ్రీ భాన్ ఆందోళనకి ముఖ్యమంత్రి శ్రీ గుండురావు మద్దతు ఉన్నదని కొందరు అనుకుంటున్నారు. తమిళనాడులో ఏమతానికి చెందినవారయినా తమిళానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. ద్రావిడ మున్నేట్ర కళగం లో తమిళం తమ మాతృభాష కానివారు ఉన్నారు. నాస్తికులుగా కాక ఏదో ఒక మతానికి చెందినవారుగా పరిగణింపబడేవారూ ఉన్నారు. ప్రపంచంలో ఎక్కడయినానరే ఇటువంటి పరిస్థితులు ఉంటాయి. అరబ్బులలో క్రైస్తవులు, మహమ్మదీయులు ఉంటారు. చీనా వారిలో అనేకమతాలకి చెందిన వారూ ఉంటారు. అందరూ తమ భాష అరబ్బుభాష లేదా చీనా భాష అని అంగీకరిస్తారు. భారతదేశంలో కొన్ని ప్రాంతాలలో మాత్రం మతానికీ, భాషకీ ముడిపెట్టబడుతోంది. పంజాబులోనూ, హర్యానాలోనూ మాటలాడే భాష ఒకటే అయినప్పటికీ ఒకచోట అది పంజాబీగానూ మరొకచోటఅది హిందీగానూ చెలామణి అవుతోందని విజ్ఞులు అంటారు. ఆందోళనలు, దౌర్జన్యాలు ఖండించదగినవేకాని భారతీయ భాషలకి సహజంగా లభించతగిన స్థానం లభించకుండా అడ్డు పడటం ఏ మాత్రం సరి కాదు. కర్ణాటకలో చెలరేగిన ఆందోళన అదుపు తప్పకముందే అధికారంలో ఉన్నవారు తగిన చర్యలు తీసుకొనటానికి ఉద్యుక్తులు కావాలి.

సమ్మెలు, లాకవుట్‌లు

1982 ఉత్పత్తి సంవత్సరం కావాలని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు. 1981లో సమ్మెలు లాకవుట్‌ల మూలాన దేశంలో 206 లక్షల "మనిషి-రోజులు"నష్టం అయ్యాయిట. ఇక 1982 లో మొదటి మూడునెలలలోనే ఇంతకన్నా ఎక్కువ నష్టం వచ్చేట్లుందని తెలుస్తోంది. బొంబాయి నగరంలో జవుళి ఫాక్టరీలు సుమారు మూడు నెలలుగా సమ్మెలో ఉన్నాయి. దీని వలన మాత్రమే భారత దేశంలో 190 లక్షల "మనిషి-రోజుల" నష్టం కలిగిందిట. ధనంలో అంచనాలు వేస్తే ఉత్పత్తి నష్టం రు. 300 కోట్లు దాకా ఉండవచ్చునని కొందరి అభిప్రాయం. కార్మికులు వేతనాల రూపంలో రు. 5 కోట్లు పోగొట్టుకున్నారుట. ప్రభుత్వంవారు రు. 45 కోట్లు నష్టపోయారుట. జవుళి పరిశ్రమకి పత్తి ముడి సరుకులలో ప్రధానమయినది. పత్తి నూలు వడికే కర్మాగారాలు, దానిని వాడే కర్మాగారాలు పనిచెయ్యకపోవటం వలన పత్తిగిరాకీ పడిపోయి రైతులకి నయితం ఇబ్బంది వచ్చిందని తెలుస్తోంది. పత్తి ధర బేలు లేదా కాండీకి రు. 100 పడిపోయిందట. పత్తి పంటలు వేసినవారికి కలిగిన నష్టం రు. 25 కోట్లు ఉండవచ్చునని కొందరు అంచనా వేశారు. వస్త్రోత్పత్తికి కావలిసిన ఇతర వస్తువుల గిరాకీ కూడా తగ్గటం సహజం. వాటి ధరలు కూడా తగ్గుతున్నాయి. ఇన్నిటి వెలలు పడినా నేత వస్త్రాలు ధరలు మాత్రం స్థిరంగానే ఉండటం ఒక విశేషం అని ఆర్థిక నిపుణులు అంటున్నారు. దీనికి కారణం ఏమిటో మాత్రం వారు సరిగ్గా చెప్పలేకపోతున్నారు. భారత దేశంలో వస్త్ర పరిశ్రమే తక్కిన పరిశ్రమలన్నిటికీ తల్లి వంటిదని అందరూ అంటూ ఉంటారు. ఇంత ముఖ్యమయిన పరిశ్రమలో పరిస్థితులు మరింత చెడిపోకమునుపే తగిన చర్యలు తీసుకొనటం అవసరం; పరిశ్రమకి చెందినవారూ, అధికారంలో ఉన్నవారూ కూడా బొంబాయి వస్త్ర కర్మాగారాల సమ్మెని పరిష్కరించటానికి మరింత కృషి చెయ్యాలి.

దేశంలో ఆగ్నేయ రైల్వే ముందడుగు!

1882లో మధ్యప్రదేశ్‌లోని అత్రిన్ ముడ్ ప్రాంతములో వెలసిన ఆగ్నేయ రైల్వే దినదినాభివృద్ధి చెందుతూ క్రమేణా బలం పుంజుకుంటూ నేటికి వంద సంవత్సరములు పరిపూర్ణ ప్రజాసేవలో ఉక్కు కర్మాగారాల బొగ్గు కంపెనీలు, వోడ రేవులు, పారిశ్రామిక పుంత, రవాణావసరాలను తీర్చి దిద్దడంలో దేశ రవాణా వ్యవస్థకు తలమానికమై వెలుగొందుతోంది.

విశాల దేశంలోని వివిధ కాతాదార్ల రవాణావసరాల దృష్ట్యా ఆగ్నేయరైల్వే సమర్థవంతంగా వస్తు రవాణా రైల్వేగా రూపొందింది. దేశం మొత్తంలోని ఆరింటి ఉక్కు కర్మాగారాల్లో ఐదు ఆగ్నేయ రైల్వేలోనే వెలశాయి. తొడుగా బెంగాల్, బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల్లోని బొగ్గు గనుల మొత్తం రవాణావసరాలను ఆగ్నేయ రైల్వే తీరుస్తోంది. పారదీప్, హాల్దియా, విశాఖ వోడ రేవులు భారీ రవాణాను ఆగ్నేయరైల్వే సమర్థవంతంగా నిర్వహిస్తోంది. మధ్యప్రదేశ్, బీహార్, ఒరిస్సా రాష్ట్రాల్లోని సిమెంటు పరిశ్రమల ఎగుమతి దిగుమతులను నిర్వహిస్తూ, ఆగ్నేయరైల్వే తన పరిధిలోనున్న పశ్చిమ బెంగాల్, బీహార్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ప్రాంతాల్లోని అపార పరిశ్రమావసరాలను నేర్పుతో తీర్చగలుగుతోంది. దేశంలోని మొత్తం రైల్వేలతో పోల్చి చూడగా పది శాతం కంటే తక్కువ స్టేషన్లు, వస్తువులు శాతం మాత్రమే (బ్రాక్ కిలోమీటరేజి గల ఆగ్నేయ రైల్వే భారతరైల్వే మొత్తం వస్తు రవాణాలో మూడవ వంతు నిర్వహిస్తోంది.

ఇటీవల ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 74 మిలియను మెట్రిక్ టన్నుల ఆదాయార్జిత వస్తురవాణాతో కలిపి మొత్తం 78 మి. మెట్రిక్ టన్నుల రవాణా పాదించింది. ఈ నాటి వరకు 1976—77 లో నెలకొలిపిన

ఆర్. పి. సింగ్
(ఆగ్నేయరైల్వే జనరల్‌మేనేజర్)

74.67 మి. మెట్రిక్ టన్నుల రవాణా ఉత్తమ ప్రమాణంగా పరిగణింపబడుతూ వచ్చింది. గత సంవత్సరంతో పరిపోల్చి చూస్తే పది మిలియను మెట్రిక్ టన్నుల అదిక రవాణా జరిగింది. ఇంతేగాక, ఉక్కు కర్మాగారాల్లో, బొగ్గు గనుల్లో, తదితర పరిశ్రమల్లో జరిగిన అధికతర ఉత్పత్తిలో, ఉత్పాదనలో వాటి విజయాల్లో ఆగ్నేయ్యరైల్వేకు విశ్వసనీయ భాగస్వామ్యం వుంది. ఉక్కు కర్మాగారాల్లో, విద్యుదుత్పాదన కేంద్రాలలో, వివిధ కీలక పరిశ్రమల్లో అవాంతర పరిస్థితులు నెదుర్కొనేలా బొగ్గు నిల్వలను రికార్డు స్థాయిలో సమకూర్చడం ఆగ్నేయరైల్వే కిరీటంలో మరో కలికి తురాయి. ఉక్కు ఉత్పత్తుల రవాణాలో సయితం ఆగ్నేయ రైల్వే పరిక్రొత్త రికార్డు సృష్టించింది. విదేశీ మారకాన్ని అధికాదికంగా సముపార్జించే పథకంలో భాగంగా కాజీరాయి ఎగుమతిలో కూడ ఆగ్నేయ రైల్వే అపూర్వ రికార్డు నెలకొల్పింది. నెలనెలా రికార్డు స్థాయిలో వస్తు రవాణా నిర్వహించే ధరల స్థిరీకరణకు పరోక్షంగా కారణ భూతమైంది ఆగ్నేయ రైలే.

దాదాపు రెండులక్షల మంది సిబ్బందీ అధికార్ల నిరంతర శ్రమ, వివిధశాఖల మధ్య పరస్పరావగాహన, వినియోగదార్ల మహోయ సహకారాలు ఈ విజయాలకు పునాదులు.

ఆగ్నేయ రైల్వే ఆరు రాష్ట్రాలకు విస్తరించి వుండడంతో ప్రయాణిక మరి రవాణా కూడా భారీ ఎత్తున జరిగింది. ప్రసిద్ధ యాత్రా కేంద్రాలయిన పూరీ, వారణాసి, అలహాబాద్, ఢిల్లీ నగరాలను నీలాచల ఎక్స్‌ప్రెస్ చుట్టి వస్తోంది. దేశంలోని బొంబాయి, కలకత్తా మహా నగరాలను గీతాంజలి ఎక్స్‌ప్రెస్ సన్నిహిత పరుస్తోంది. కలకత్తా, మద్రాసు మహానగరాల మధ్య వారధిగా కోరమండల్ ఎక్స్‌ప్రెస్ పుండనే వుంది. హౌరియా— నందీఘర్ ఎక్స్‌ప్రెస్ చోటా నాగపూర్ ప్రాంతాన్ని ఢిల్లీ, చండీఘర్‌లతో అనుసంధిస్తోంది. బొకారో — మద్రాసునగరాల మధ్య దూరాన్ని తగ్గిస్తూ రాంచీ మద్రాసు నగరాల మధ్య ప్రయాణ సదుపాయం కల్పించబడింది. ఇటీవలనే ఎ. సి. స్లీపర్ సదుపాయం అదనంగా తోడించి గీతాంజలీ ఎక్స్‌ప్రెస్ నడకను వారంలో నాలుగు రోజులనుండి ఐదు రోజులకు పెంచడం జరిగింది. ఆగ్నేయ రైల్వేలో ప్రయాణికుల రైళ్లు 95 శాతం మేరకు సమయపాలన పాటిస్తూ సంతృప్తి కర ఫలితాలను అందిస్తున్నాయి.

విశాఖ ఉక్కు కర్మాగారం, రైతరీ (ఒరిస్సా) ఉక్కు కర్మాగారం కొత్తగా వెలుస్తున్నాయి. ఒరిస్సాలో కొత్తగా అల్యుమినియం కర్మాగారం రానున్నది. బెంగాల్, బీహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో కొత్తగా బొగ్గు నిధులను వెలికి తీసి పరిశుభ్ర పరిచే పథకాలు అమలులోకి రానున్నాయి. క్రొత్తగా మరిన్ని సిమెంటు కంపెనీలు వెలుస్తున్నాయి. బొకారో, భిలాయ్ వంటి ఉక్కుకర్మాగారాల విస్తరణ జరుగుతోంది. ఈ కారణాల వల్ల, ఇప్పటికే బృహత్తర రవాణా నిర్వహిస్తున్న ఆగ్నేయరైల్వే సుదూర భవిష్యత్తులో మరెన్నో సవాళ్లను ఎదుర్కోవలసి వస్తుంది. రానున్న సంవత్సరాలలో దీనికి దీటుగా రవాణా వ్యూహాన్ని ఆగ్నేయ రైల్వే సిద్ధపరచుకోవలసి వుంటుంది. వస్తు నాహనాల సంపూర్ణ సద్వినియోగానికి నాందిగా తలంచి వారాంతపు ప్రసారాల విస్తరణ జరగాలి.

"మునిమాణిక్యం"గారి విరాద జోకులు

మునిమాణిక్యంగారి పేరు చెప్పగానే మనకు 'కాంతం కథలు' గుర్తొస్తాయి! ఆయన వృత్తి, చేత చిత్రత అధ్యాపకులు- అయినా ప్రవృత్తి, చేత హాస్యరచయిత!

మునిమాణిక్యంగారు తెలుగులో గట్టి వారని ఆయనపనిచేసే స్కూలు హెడ్మాస్టరు ఆయనకు ఒకసారి కొన్ని తెలుగు క్లాసులు యిచ్చారట, పాఠాలుచెప్పమని.

అయితే ఈ హిస్టరీ మాష్టారు తెలుగు మాష్టారు కావటం తెలుగు పండితుల ఈర్ష్య, అసూయలకు కారణమైంది!

మునిమాణిక్యంగారు తెలుగు చెప్పటానికి ధైర్యం చేయటంలో కొన్ని బలమైన కారణాలు వున్నాయి. తెలుగు రచనలు చేసివుండటంచేత తెలుగు పాఠం చెప్పలేనా — అనే ధైర్యం; తెలుగు టెక్స్ట్ పుస్తకాలకు అయిదుగురు పండితుల నోట్సుకూడా అప్పట్లో లభ్యమయేది! పైగా ఈ చిన్నపాఠ్యాలకు తెలుగు పాఠం చెప్పలేనా?- అనే మొండి ధైర్యమూ ఆయనకుండేది.

అయితే వ్యాకరణ విషయాలొచ్చేసరికి హెడ్మాష్టరి మేష్టరిని పిల్లలు పిచ్చి పిచ్చి ప్రశ్నలు తెలివిగా అడగటం ప్రారంభించారు.

ఒక కుర్రవాడు "జల్లెడు మోమువాడు — అంటే ఏమిటి సార్?" అన్నాడట, ఒక పద్య పాదం మధ్యలో చిత్తుకొని.

విజారికిది "కృపారసజలు పై జల్లెడ మోమువాడు" అనే పద్యపాదం.

ఈ సంగతి వివరించి మునిమాణిక్యంగారు ఆ ఇబ్బంది నుంచి గట్టున పడ్డారట.

ఒకరోజు ఒక కుర్రవాడు "లంగూడి అంటే ఏమిటి సార్?"—అంటూ అడిగాడట మునిమాణిక్యంగారిని.

అలాంటి మాటలిప్పుడూ వినిఉండక పోవటంచేత "ఇదెక్కడి మాట-ఏవున్నకంలోది?" అన్నారట మునిమాణిక్యం.

"ఇది వెంకయ్య వ్యాకరణంలోదండి" అన్నాడట కుర్రవాడు.

"ఆ పుస్తకం పట్టా — అదేమిటో సందర్భం చూడాలి" అన్నారట మునిమాణిక్యం, అప్పటికి మరో మార్గంలేక. ఆ పూటకు బెల్ అయిపోయింది. తీరా దగ్గిరకు వచ్చి చూస్తే ఆ పుస్తకంలోని రెండవరోజు చూస్తే వెంకయ్య వ్యాకరణంలో "అ, ఆ, ఇ, ఈ లంగూడి" అనే వ్యాకరణసూత్ర వివరణ కనిపించిందట.

మరో కుర్రవాడు వచ్చి "శావణుణి ఇంటిపేరేమిటి సార్?" అన్నాడట.

వెంటనే మునిమాణిక్యంగారికి ఏం చెప్పాలో తోచక "ఆ రోజల్లో ఇంటి పేర్లు ఎక్కడ వున్నాయి?" అన్నారట.

అయితే ఆ కుర్రవాడు "రావణుడి ఇంటిపేరు 'గాడె'—" అన్నాడట.

మునిమాణిక్యంగారు ఇంకా వివరాలకోసం చదవగా "గర్వించి చెడిపోయె గాడె రావణుడు!" అని వుందట. అక్కడ సంధివల్ల వచ్చిన అర్థాన్ని అలా అపార్థం చేసుకోవటంవల్ల కలిగిన పెడార్థం ఏమిటో ఆయన గ్రహించారట.

మునిమాణిక్యంగారు ఓసారి రైల్లో ప్రయాణం చేస్తున్నారుట! ఇంతలో రైలు ఓ పెద్ద స్టేషనులో ఆగింది. అంతవరకు మునిమాణిక్యంగారిని వింతో మర్యాదచేసిన ఆసామి తన కొడుకుతో "ఒరేయ్ అబ్బాయ్! వెంటనే స్టేషనులో వట్రాలా?" అన్నాడట.

ఆ కుర్రవాడికి "స్కెనాజర్స్" అంటే ఏమిటో తెలియక తెల్లమొహం వేయగానే "వెధవకు స్కెనాజర్స్ అంటే ఏమిటో తెలియదు ఏలా వెలబడ్డాడో మాడండి! అబ్బే ఈ రోజల్లో పిల్లలకు ఇంత తిన్న విషయంకూడా తెలియటంలేదుసార్! ఛీ...ఛీ! చెప్పకుంటే పిగ్గు చేటు!" అన్నాడట తన బాధ ముని మాణిక్యంగారితో చెప్పుకుంటూ.

అయితే మునిమాణిక్యంగారికి కూడా స్కెనాజర్స్ అంటే తెలియకపోవటంతో ఏమీ మాట్లాడకుండా ఊరుకున్నారట!

తరువాత బడికదిలి మరో స్టేషను వచ్చాక ఆ తండ్రీ-కొడుకులూ మునిమాణిక్యంగారితో బాటే దిగారట! అంతా తిరిగిరాని వాళ్ళు వెళ్ళిపోతుండగా "ఇంతకీ స్కెనాజర్స్ అంటే ఏమిటో అర్థం చెప్పనేలేదు?"— అన్నారు మునిమాణిక్యంగారు.

"నాకూ తెలియదండి! కేవలం 'స్కెనాజర్స్' అనే పదప్రయోగం వస్తుంది మీ మీద ఓ జోక్ తిసిరాను! మీరు ప్రముఖ హాస్య రచయితలు గదా! నేను మీ పూర్వవిద్యార్థిని-మీరు గుర్తుపట్టలేదు!" అన్నాడు వెళ్ళా వెళ్ళా!

—మిత్రశ్రీ

రాజకీయ ప్రవేశం

ఆర్యా, శ్రీ రామారావుగారు రాజకీయ ప్రవేశం గురించి కొందరు నాయకులు గోరంత కొండంతంలుచేసి చెప్పుకుంటున్నారు. దానికితోడు రామారావుగారుగూడా రాజకీయాలలో ప్రవేశించి ప్రజాసేవచేస్తాను అని అంటున్నారు. అది కల్ల. నీనిజటుడుగా ప్రజాసేవ చేయలేరా! రాజకీయాల్లో ప్రవేశం చేయాలా! అయినా 16 సంవత్సరాలుగా చిత్రప్రతిభవత్యంగా ఏలుతున్న కాంగ్రెస్ ప్రభుత్వమే ఈప్రజల కష్టసుఖాలు తెల్సుకోలేకపోయింది. అలాంటి శ్రీ రామారావుగారు ఏమి చేయగలరు? రాజకీయం అంటే సినిమా అనుకున్నారా! అయినా సరదా ఎందుకు కాదనాలి!

కె. రమణ, కొత్తకోటవారిపేట, ఆనుదాల పిన్ 532185

పాఠ్యపుస్తకాల నిర్ణయం

ఆర్యా, తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు 82జిల్లాకి పాఠ్యాంశాల నిర్ణయములో కొంత వివేచన లోపించిందని చెప్పాలి. తెలుగు ఎం.ఎ. పాఠ్యభాగములందు రఘునాథ నాయకునివాల్మీకి చరిత్ర, పన్నెండో కుమార సంభవము భారతం, ఆముక్త మాల్యదలాంటి మహాకావ్యాలు నిర్ణయించుకోవటం ఆనవాయితీ అయినప్పటికీ ఆ కావ్యాలు నిర్ణయించేటప్పుడు ఆ కావ్యాలలో మొకదానిని నిర్ణయించామంటూ డా. సి. నారాయణరెడ్డిగారి మంటలు—మూనవుడు అనే దాన్ని నిర్ణయించారు. దీనికోసమైతే తిరుపతి — వెల్లూరులలో కంట్లోవత్తి వేసికొని వెతికాను. కాని ఒక పూర్తిగైనా ఆ పుస్తకం లేదు. బహుశ 20మార్కుల పుస్తకమైన సి. నా. రె. వారి ఆధునిక కావ్యము పెట్టితే బాధలేదు. కాని పుస్తకాలు లభించక రేపు పేపేమి చేయాలి. అర్థం కాకున్నది. అచ్చు పుస్తకాలుదొరకని పక్షంలో వాటిని నిర్ణయించిన విశ్వవిద్యాలయ పాలకులేఉపశమన విధానం చూపాలి.

విద్వాన్ పుల్లూరు రామకృష్ణయ్య.
శ్రీకాళహస్తి —517644.

రాజకీయాలు—రామారావు

ఆర్యా, ప్రముఖ చలన చిత్ర నటులు శ్రీ రామారావు ప్రస్తుత రాష్ట్ర ప్రజల పరిస్థితులను గురించి బాధతో తాము ప్రకటించారు. కాని అరవై సంవత్సరములు నిండిన తరువాతనా ప్రజాసేవ? పిన్న వయసులోనే తమ సర్వస్వం దేశంకోసం త్యాగం చేసిన మహా నాయకులున్నారు. రామారావుగారు కొన్ని అసభ్య చిత్రాలలో నటించి ప్రజల విమర్శకుగురియైనారు. ఆయన తమ కుటుంబం కోసం ఎన్నో లక్షలు సంపాదించి చివరకు వృద్ధాప్యంలో విశ్రాంతి తీసుకోవలసినది పోయి రాజకీయాలలో ప్రవేశిస్తానటంహాస్యాస్పదంగా నున్నది. నిజంగా ప్రజాసేవ చేయాలంటే రాజకీయాలలోనే ఆయనకు సాధ్యమా? కేవలం ప్రాంతీయ పార్టీ స్థాపించి అధికారం కోసం ప్రయత్నించడంతోచనియం. ఇంకా కాలక్షేపం కోసం సినిమా రంగంలోనే యుండుట మంచిదని మనవి చేస్తున్నాను.

పి. రంగారావు, అరండల్‌పేట, 7వ లైన్, గుంటూరు.

ప్రాంతీయ పార్టీ

ఆర్యా, శ్రీ రామారావు రాజకీయాలలో ప్రవేశించనున్నట్లు ఈమధ్య పత్రికలలో వార్తలొచ్చాయి. ప్రజా సేవ చేయడం కోసమే నేను రాజకీయాలలో ప్రవేశిస్తున్నానని కూడా ప్రకటించారు. పేదల దీన బ్రతుకుల ఇంత కాలం కన్నీంచలేదా? నా దేశం ఎటు పోతోంది, అని ఆవేశంగా అనటమేనా ప్రజాసేవ అంటే? ప్రజాసేవ చేయటాన్కి కేవలం రాజకీయాలే అక్కర్లేదు. మనసుంటే, ఎన్నో మార్గాలున్నాయి.

జె. శ్రీనివాస, జె. వెంకట శ్రీధర్, కోడిగంటివారి పేటి, విజయనగరం—2.

నిర్లక్ష్య వైఖరి

ఆర్యా, బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌వారు నిర్వహిస్తున్నట్టువంటి, ఈనెల 19 నుంచి ఎస్. ఎస్. సి. కి పరీక్షలలో 27 వ జరుగవలసిన పరీక్షలలో ప్రవేశపెట్టినప్రశ్న ప్రకటించారు. కాని అరవై సంవత్సరములు నిండిన తరువాతనా ప్రజాసేవ? పిన్న వయసులోనే తమ సర్వస్వం దేశంకోసం త్యాగం చేసిన మహా నాయకులున్నారు. రామారావుగారు కొన్ని అసభ్య చిత్రాలలో నటించి ప్రజల విమర్శకుగురియైనారు. ఆయన తమ కుటుంబం కోసం ఎన్నో లక్షలు సంపాదించి చివరకు వృద్ధాప్యంలో విశ్రాంతి తీసుకోవలసినది పోయి రాజకీయాలలో ప్రవేశిస్తానటంహాస్యాస్పదంగా నున్నది. నిజంగా ప్రజాసేవ చేయాలంటే రాజకీయాలలోనే ఆయనకు సాధ్యమా? కేవలం ప్రాంతీయ పార్టీ స్థాపించి అధికారం కోసం ప్రయత్నించడంతోచనియం. ఇంకా కాలక్షేపం కోసం సినిమా రంగంలోనే యుండుట మంచిదని మనవి చేస్తున్నాను.

పి. రంగారావు, అరండల్‌పేట, 7వ లైన్, గుంటూరు.

భవితవ్యం పూజ్యం

ఆర్యా, కోటీశ్వరులైనవారు ప్రజా సంక్షేమం కోరి ధనం వెల్వించగలిగితే తప్పక గుర్తింపు కలుగుతుంది. కోట్లు అర్జిస్తూ పోషిస్తూ పదాలు వల్లిస్తే భవితవ్యం పూజ్యం.

కె. బి. ఇ. ఆర్. కుమార్, ఆత్మకూరు, (గుంటూరు)

శివాజీ కులం ఏది?

ఆర్యా, తమ పత్రికలో "జై భవానీ, జై శివాజీ" సీరియల్‌గా వేస్తున్నారు. రచన సులభ శైలిలో ఆకర్షణీయంగా సాగుతున్నది. ఎంచుకున్న విషయం కూడా ఉదాత్తమైనది కావడంతో పాటకులలో మంచి సంచలనం కలిగించగలదు.

ప్రతి భారతీయుని హృదయంలో సుస్థిర స్థానంలో పాతుకు పోయివున్న శివాజీ చరిత్ర చర్చిత చర్వణమైనపుడు కూడా చవులు పుట్టిస్తుంది. ఒక సందేహం. శివాజీ కులం ఏది? తెలుసుకోవాలన్న కుతూహలంతో మాత్రమే అడుగుతున్నాను.

డా. కె. రవీంద్రబాబు, దేవీ వర్సింగ్ హోమ్స్, తెనాలి.

రాజధాని వార్తలు

యువజన కాంగ్రెస్(ఐ) నాయకుని పార్టీమార్పు: ఖండన

లాల్‌బర్యాజా యువజన కాంగ్రెస్ (ఐ) నాయకులమని చెప్పుకొన్న శ్రీ మల్లి భార్జున్ అనేవ్యక్తి కాంగ్రెస్ (ఐ) నుండి తెలుగుదేశం "తెలుగు దేశం" పార్టీలో ప్రవేశించాడని వచ్చిన వార్తపై ఆంధ్రా యువజన యువజన కాంగ్రెస్ (ఐ) కమిటి అధ్యక్షులు శ్రీ ఎస్. పాండురంగారావు పత్రికా ప్రకటనచేస్తూ శ్రీ మల్లిఖార్జున్ అనే వ్యక్తి కాంగ్రెస్ (ఐ) కనీసం ప్రాథమిక సభ్యుడు కూడా కాదని అసలు కాంగ్రెస్ (ఐ) పార్టీకి సంబంధించిన వాడు కాడని స్పష్టం చేశారు.

పాతబస్తీనుండి మూడు వందల మంది

శ్రీ సి. అంజదాస్, శ్రీ ఆర్. సి. సంజీవరావు, అశోక్‌ల నాయకత్వంలో సుమారు 300 మంది యువకులు లాల్ దర్వాజాలో సమావేశమై "తెలుగుదేశం" లో చేరినారు.

సైనికరిక్రూట్‌మెంట్

సికింద్రాబాదు బ్రాంచి రిక్రూట్‌మెంట్ కార్యాలయంవారు, 1982 మే 3, 4 న వరంగల్ జిల్లాలోని జనగాంలో సైన్యంలో చేరుటకు అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అభ్యర్థుల ఎత్తు 16.2 సెం. మీటర్లు, బరువు 50 కిలోగ్రాములు, ఛాతి 77 సెం. మీటర్లు పూర్తి పీల్చివదిలినపుడు 75 సెంటీమీటర్లు ఉండాలి.

17 నుండి 20 సంవత్సరాల వయో పరిమితి కలవారు (5 నుండి 9 వ తరగతి వరకు) 17 నుండి 21 సంవత్సరాలవయో పరిమితి కలవారు (10 వ తరగతి వరకు కనిష్ఠ గాని) చదివిన అభ్యర్థులు దీనికి అర్హులు.

17 నుండి 23 సంవత్సరాల వయో పరిమితి గల అభ్యర్థులు (పదవ తరగతి గాని పైచదువులు) గుమాస్తాలు, క్లర్కులు ఉద్యోగాలకు అర్హులు.

17 నుండి 25 సంవత్సరాల వయో పరిమితిగల అభ్యర్థులు వంటవని, కుట్టువని, వడ్రంగి, చాకలి, మంగలివనికి వివిధ ఉద్యోగాలకు అర్హులు. వీరికి కనీసం 5 వ తరగతి వరకు చదివివుండాలి.

స్కూలు వార్షికోత్సవం

ముషీరాబాదు జెనిపి కాలనీలోని వయోలిన్ స్కూలు వార్షికోత్సవం శ్రీ ఆర్. ఎస్. రావు అధ్యక్షతన జరిగింది. స్కూలు స్థాపకకర్త శ్రీ ఎం. ఎస్. సలాంసాహెబ్, హెడ్మాస్టరు శ్రీమతి ప్రేమలతా స్కూలు రిపోర్టు చదివారు. స్కూలు బిల్డింగ్ శ్రీ రామచంద్రారెడి కట్టించారు. "వయోలిన్ కే బచ్చేహుం హం" ప్రార్థనతో సభ ప్రారంభమై, వెల్‌కం డాన్సు, "ఎలా వచ్చివమ్మ కృష్ణుడు" కృష్ణ డాన్సు, పూలమ్మ డాన్సు, అంటీ మోనీడాన్సు, శ్రీ దేవీ ప్యారీ రాజస్థాన్ డాన్సు, కరేపాల్ట్రీ పిక్చర్ మెన్ డాన్సు, బలేతాత బాబూజీ డాన్సు, కాలిమురిగీ డాన్సు, మంజలపార్టీ, లార్డ్ బుద్ధ డాన్సు, డ్రామాలతో స్కూలు బాలబాలికలు, వివిధ వేషాలతో ఆడి, పాడి, వచ్చిన ప్రజలను ఆనందపరిచారు.

కార్యాలయం మార్పు

వంజగుటలోని పట్టణపరిశ్రమశాఖ డైరెక్టరు కార్యాలయాన్ని పంజాలయం రోడ్డులోని ఏ. జి. కార్యాలయానికి ఎదుగుగా గల సామ్రాట్ భవన సముదాయంలోకి మార్చడం జరిగింది.

బియ్యంవర్తకునిఅరెస్టు

మచ్చబొలారంలో ఒక వ్యాపారస్థుడు 41 క్వింటాళ్ళ బియ్యం లెక్కలోకి తీసుకోకుండా దాచినందుకు పోలీసులు అరెస్టుచేసి రూ. 9 వేలు జరిమానా చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

విన్నవాళంతం — సంధ్య70, అలంకార్ తిరువాలు, శ్రీదేవి, శోభన
డాక్టర్ సినిమాయాక్టర్ — మజాసీ, అంజలి.
ప్రేమాభిషేకం — అప్సర
ఇద్దరుకొడుకులు — సాగర్
వంశోద్ధరుడు — స్వాతి, సప్న
బంగారు భూమి — నోబుల్.
బంగారు కాపురం — సంగం, పరదైజు
విప్పుతో చెలగాటం — శాంతి, రాజ్వీర్.
కృష్ణార్జునులు — మజెస్టిక్ 70, చిత్రాణి.
గృహప్రవేశం — జివి70,
దాన వీర శూర కర్ణ — రాధిక.
అభిమాన లు — శ్రీలక్ష్మిటాకీస్.
కొండపిటిసింహం — సెలక్ట్‌టాకీస్
అంతంకాదిది ఆరంభం — వసంత్
భక్త కన్నప్ప — తారకరామా.
జాదూగాడు — వెంకటేశ్
దొంగలొస్తున్నారు జాగ్రత్త — సత్యం70.
చుట్టానికి కళ్ళులేవు — బాలాజీ
చిత్రమందిర్.
కార్తీక దీపం — కోణార్క్
పేదంతపుట్టిల మోడ — అనంతా
రాగ దీపం — పద్మకి
గజదొంగ — మీరా
ఆకలి రాజ్యం — మజెస్టిక్ 35
పుట్టాపురంలో — సంధ్య 35
నాయుగారబ్బాయి — రామేశ్వర్
దేవుడుచేసిన మనవలు — రీగల్.
సప్తపది — శారద

హిందీ:

శాకా — రామకృష్ణ 35, ప్రభాత్35, అల్కా, ఆశా, ఆనంద్, శ్రీరమణ 70, గోల్.
కష్మకష్ — కమల్.
దేశ్ ప్రేమీ — వెంకటరమణ, షమ
నిమల్. అంబ 70, మంజ, రాధా
దాదా — శేష్‌మహల్
నౌరీ — మధు 35.
. రీత్ — మినీపాలస్
ఆన్ మిలో సజనా — మనోహర్
శా స్టోరీ — కల్పన
ఆమ్ సిపామ్ న — అశోక్,
చోర్‌సి — దిలీషధ,
అప్నాబనాలో — రామకృష్ణ 70,
బేమిసాల్ — మహేశ్వరి—70.
శ్రీమాన్ శ్రీమతి — జవ్రిది,
జీవన్ ధారా — సుధా టాకీస్, రాయల్, ప్రశాంత్
లాటేర — పద్మ 35
పూనమ్ — పవిరంగి
అపురత్ — అత.
బయోలో ఎంబిసీ జియో — ప్రకాష్
ఆపస్ కీ బాత్ — శాంతి, మూలజ్, స్కైలైన్, రాజా టాకీస్, నటరాజ

ఇంగ్లీషు:

ఐ హేట్ ఐ లవ్ యు — స్టార్ — ప్రభాత్ 70
వో హెవెన్లీ

బద్వేల్‌లో పాలిటెక్నిక్ కాలేజి భవనానికి శంకుస్థాపన

బద్వేలు, ఏప్రిల్ 19:

బద్వేల్‌లోని శ్రీ ఆనందం స్మారక పాలిటెక్నిక్ కాలేజి భవనానికి సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి శంకుస్థాపన చేశారు. ప్రజలు ముందుకు వస్తే ప్రజలకు ఉపయోగపడే ఏ కార్యక్రమమైనా చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా వున్నదని ఆయన తెలిపారు.

సభకు అధ్యక్షత వహించిన ఎక్సైజు శాఖ మంత్రి డా. వై. ఎస్ రాజశేఖర రెడ్డి సాంకేతిక విద్య ప్రాముఖ్యతను వివరించారు. వెనుకబడిన ప్రాంతంగా గుర్తించిన తెలంగాణ జిల్లాలో ప్రభుత్వ ప్రయివేటు రంగంలో పెక్కు కళాశాలలను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు.

మాజీ శాసనసభ్యుడు శ్రీ సి. హరి రెడ్డి డా హెచ్. నరసింహారావు సర్వశ్రీ ప్రకాశరెడ్డి, ఏ రామిరెడ్డి, మలయాద్రి, బి. కృష్ణమ్మ, నరసింహారి, సర్పంచ్ శ్రీ ఎరంధామయ్యకూడా మాటాడారు.

బద్వేల్‌లో అగ్నిమాపక కేంద్రం శాశ్వతంగా ఏర్పాటు చేసేందుకు రక్షిత సిటీ సరఫరా పథకం ప్రారంభించేందుకు మంత్రులు సహకరించాలని శాసన సభ్యుడు డా. వి శివరామకృష్ణయ్య కోరారు. తొలుత కళాశాల కిరస్పాండెంట్ శ్రీ పి. నారాయణరెడ్డి. (మాజీ (ఎం. ఎల్.ఎ.) అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ రామసుబ్బారెడ్డి వందన సమర్పణ చేశారు. (కం)

పశ్చిమ బెంగాల్‌లో జనతా అభ్యర్థులు

కలకత్తా, ఏప్రిల్ 19:

పశ్చిమ బెంగాల్ శాసన సభ ఎన్నికల్లో జనతాపార్టీ పోటీ చేసే 68 సీట్లలో 58 స్థానాలకు ఈ పార్టీ రాష్ట్రశాఖ అభ్యర్థుల పేరను ప్రకటించింది. మిగిలిన 10 స్థానాల విషయం కాంగ్రెసు (ఐ) తో చర్చలు జరుపుతోంది.

విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రనృత్యోత్సవాలలో "దశావతారవర్ణన" నృత్య ప్రదర్శన ఇచ్చిన శ్రీమతి లక్ష్మీమహంతి. ఈమె "విశాఖ నృత్యకళాకేంద్ర" అనే సంస్థ స్థాపించి విశాఖపట్నంలో పలువురు బాలబాలికలకి నృత్యంలో శిక్షణఇస్తున్నారు.

పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘానికి ప్రారంభోత్సవం

మల్యాల, ఏప్రిల్ 19:

కరీంనగర్ జిల్లా మల్యాల తాలూకా పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘానికి మల్యాల పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ టి. జీవన్ రెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

సభకు బి.డి.ఓ. శ్రీ మల్లేశం అధ్యక్షత వహించారు. సంఘాధ్యక్షుడు శ్రీ రాజేందర్ స్వాగతం చెప్పారు. కరీంనగరం జిల్లా రచయితల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం వి. నరసింహారెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీ ఎం. సుదర్శన్, మ్యాడంపెల్లి గ్రామ సర్పంచ్ శ్రీ ఎం. అంజిరెడ్డి పంచాయతీ విస్తరణాధికారి సంఘం కర్తవ్యాలను హక్కులకు గురించి మాట్లాడారు.

తాలూకాలోని 60 గ్రామాల నుండి 100 సభ్యులు హాజరయినట్లు శ్రీ రాజేందర్ తెలిపారు. సంఘం కార్యదర్శి శ్రీ ముదుగంటి గోపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

లారీ దూసుకుపోగా ఇద్దరు వ్యక్తుల మృతి

నల్లగొండ, ఏప్రిల్ 19:

హైదరాబాదు—విజయవాడ జాతీయ రహదారిపై ఇక్కడికి 45 కి. మీ. దూరంలోని లేకమట్ట వద్ద టెడుబర్ సయి ఉన్న లారీని మరో లారీ ఒకటి దూసుకుపోగా ఇద్దరు వ్యక్తులు మరణించారు. 17 వ తేదీ రాత్రి 9 గంటలకు లేకమళ్ళ సైడువద్ద కూర్చుని ఉన్న పి. డబ్లు్యు రోలరు డ్రైవరు మహ్మద్ హుస్సేన్ పైన, మరొక్క వ్యక్తి పైన లారీ దూసుకుపోగా ఒక వ్యక్తి అక్కడి కక్కడే మరణించాడు. డ్రైవరు హుస్సేన్ సూర్యాపేట ఆస్పత్రికి తరలించిన అనంతరం చనిపోయాడు. హుస్సేన్ వయసు 50 సంవత్సరాలు. లారీ బోల్తా పడింది.

కుష్ఠు రోగుల నిలయంగా మారిన శిథిలాలయం

సూర్యాపేట, ఏప్రిల్ 19:

పట్టణంలోని సిడిబొడున పుండి ఓ ఆలయం. ఒకప్పుడు ఎంతో గొప్పగా పూజలు అందుకున్నదట ఆ గుళ్ళోని దేవుడు.

కానీ ఈ రోజు ఆ దేవుడి అర్చన మాటి కెవరూ రావడంలేదు. సుఖవ్యాధి, కుష్ఠువ్యాధి పీడితుల్ని మినహాయిస్తే కొన్ని రోజులుపోతే ఆ గుళ్ళోవున్న దేవుడికి నిలువ నీడకూడ లేకుండా పోవచ్చు. కారణం ఇప్పుడే ఆలయం పైకప్పు కొంతభాగం కూలిపోయింది. గోడలు శిథిలావస్థలో వున్నాయి.

ప్రస్తుతం ఈ ఆలయంలో అర్చనలు ఆగిపోయిన కారణంగా, భిక్షుకులూ, కుష్ఠువ్యాధి సోకిన వారూ, సుఖవ్యాధి పీడితులూ నివసిస్తున్నారట.

అయితే కుష్ఠు రోగులు ఇక్కడ నివసిస్తున్నందువలన పట్టణంలో కుష్ఠువ్యాధి సోకకుండేమోనని స్థానికులు ఆందోళన వ్యక్తంచేసారు. పరికోసం ఊరి బయట లెగర్సు హోమ్‌ని నిర్మించవలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వం, అధికారులు కలిసి గుళ్ళోని దేవుడితోపాటు కుష్ఠు రోగులకు కూడ నిలువ నీడ కల్పిస్తే అందరికీ బాగుంటుంది. "సర్వేజనా సుఖినో భవంతు" అనే మాటకు సార్థకత లభిస్తుంది. (హి. స.)

తెలుగుదేశం పార్టీ : నల్గొండ ఎం.ఎల్.ఎ. విమర్శ

నకొండ, ఏప్రిల్ 19:

నమస్యల పరిష్కారానికి ఆత్మార్పణతో పరిష్కార మార్గం కాదని ఇటీవల తమ్ములు జలతో ప్రసంగిస్తూ రాయలసీమకు కృష్ణా జలాలతో తాను ఆత్మార్పణ చేసుకుంటానని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. టి. రామారావు అనడం ప్రజలను మోసం చేయటమేనని నకొండ ఎం. ఎల్. ఎ. శ్రీ గుట్టా మోహన్‌రెడ్డి వ్యక్తిగత ప్రకటనలో విమర్శించారు. ప్రాంతీయ తత్వంతో తెలుగుదేశం పార్టీ పేరు పెట్టుకున్నానని ప్రకటించిన శ్రీ ఎన్. టి. ఆర్. ఒక రాయలసీమ జిల్లాల సమస్యకై ఆత్మాహుతి చేసుకుంటానని అనడం ప్రాంతీయ తత్వాన్ని రేకెత్తించటమని శ్రీ మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేవలం ఇది ఒక రాజకీయ ఎత్తుగడేనని ఆయన చెప్పారు పుట్టుకలోనే రాజకీయ ఎత్తుగడలు ప్రారంభిస్తే ప్రజలెలా నమ్ముతారని శ్రీ రెడ్డి వ్యక్తంచేశారు

తెలంగాణా కోస్తా జిల్లాల వారిగా శ్రీ ఎస్. టి ఆర్, ప్రసంగించేప్పుడు వారి ప్రాంతాల సమస్యలపై మరల ఆత్మాహుతి చేసుకొంటానని ప్రకటించారా అని అడిగారు. తెలంగాణా, కోస్తాలలోకూడా వెనుకబడిన ప్రదేశము ఉన్నదని ఆయన చెప్పారు. రాజకీయ అనుభవం, అవగాహన లేని వారు పార్టీలు ప్రారంభించి ప్రజలను మోసగించవద్దని ఆయన కోరారు తెలంగాణ తన పార్టీకి ప్రాంతీయ తత్వాలు రేకెత్తించడము సరైనదికాదని ఆయన సూచించారు.

నల్గొండ జిల్లా అభివృద్ధికై శ్రీశైలం ఎడమ కాలువ శంకుస్థాపనకై సత్వర చర్యలు తీసుకోవాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.

66 లక్షల టన్నుల బియ్యం సేకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:

1981 - 82 మార్కెటింగ్ సీజనులో 66 లక్షల టన్నుల బియ్యం సేకరణ జరిగినట్లు ఒక అధికార ప్రకటనలో వెల్లడించారు. గత ఏడాది ఇదేకాలంలో 51 లక్షల టన్నుల బియ్యం మాత్రమే సేకరించారు.

సేకరించగలిగారు.

అన్ని రాష్ట్రాలకంటే పంజాబ్‌లో అత్యధికంగా 30 లక్షల టన్నుల బియ్యం సేకరించారు. ఆంధ్రప్రదేశ్‌లో 76 వేల టన్నుల బియ్యం మాత్రమే సేకరించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఈ నెల 17న జెడ్డాకు వచ్చినప్పుడు మక్కా గవర్నరు శ్రీ హెచ్. ఆర్. హెచ్. ప్రిన్స్ మజీద్ బిన్ అబ్దుల్ అజీజ్ తదితరులు ఆమెకు స్వాగతం చెప్పినప్పటి చిత్రం.

కర్రీ సారా తయారీకి కఠిన శిక్ష

హైదరాబాదు, ఏప్రిల్ 19:

కర్రీ సారా తయారు చేసినందుకు కరీంనగర్ జిల్లా, పెద్దపల్లి తాలూకా, అత్కూరు తాండకు చెందిన జిరుపుల రాంజీనాయక్, మోతిలాల్, మంతు, గంగారాం, రాయలు, శ్రీమతి లక్ష్మీబాయి, రాజేశ్వరీబాయిలకు మెట్‌పల్లి మొదటి తరగతి మునసబ్ మెజిస్ట్రేటు రెండేళ్ళు కఠినశిక్ష, రెండేసి వందలు జుర్మానా విధించారు. కోరుట్ల ఎక్సయిజు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ వి. మహిపాలరెడ్డి ఈ కేసులు పట్టుకున్నారు.

తపాలాశాఖచే ఉత్తరాల పోటీ నిర్వహణ

హైదరాబాద్, ఏప్రిల్ 19:

యూనివర్సల్ పోస్టల్ యూనియన్ ఏటానిర్వహిస్తున్న యువకుల ఉత్తరాల రచన పోటీలు భారత తంతితపాల శాఖ జూన్ 9న నిర్వహిస్తుంది. పోటీలో పాల్గొనే బాల బాలికలు 11 నుండి 15 సంవత్సరాల వయసులోని వారుగా వుండాలి శీర్షిక "2000 సంవత్సరాలలో ఉండే పిల్లలు" ఉత్తరం రాయడం. ఇంగ్లీషు, హిందీ, ప్రాంతీయ భాషలలో దేనిలో నైనా ఒక భాషను ఎంపికచేసుకోవచ్చు. పరీక్షకాలం ఒక గంట. దరఖాస్తులు హైదరాబాదు కిప్పుడు. విజయవాడ ప్రాంతీయ డైరెక్టరు కార్యాలయానికు ఏప్రిల్ 30 వ తేదీలోగా పంపాలి. ఖరీదరఖాస్తుపారాలు శుంఠపు, దరఖాస్తులలో పుట్టినతేదీ సర్టిఫికేటు పంపాలి. మొదటి మూడు ఉత్తమ రచనకు నగదు బహుమతితోపాటు తపాలా బిళ్ళ అల్బమ్ ఇస్తారు. ఎంపికయిన దరఖాస్తులను స్విజర్‌లాండు పంపిస్తారు.

వేరుశెనగ అక్రమ రవాణా: డ్రైవరు అరెస్ట్

హైదరాబాదు, ఏప్రిల్ 19:

వేరుశెనగ విత్తనాలు అక్రమంగా రవాణా అవుతున్నాయని వార్త తెలియగానే పోలీసు విభాగం వారు కరకట్ వద్ద కాచి బేగంబజారులోని న్యూ మహారాష్ట్రా రోడు కారియర్స్ కంపెనీ లారీని పట్టుకొని తనిఖీచేయగా కొబ్బరికాయల సంచులు, తుషార్ దళ్ళాలు పళ్ళ బస్తాల కింద 45 బస్తాల వేరుశెనగ విత్తనాలను పట్టుకొని, కంపెనీపై దాడిచేసి లారీకంపెనీ మేనేజరును, డ్రైవరు, క్లీనరును అరెస్టు చేశారు విత్తనాల విలువ రు. 17 వేలు వుంటుంది.

ఆరేళ్లయినా పూర్తికాని మానేరు వంతెన

వేములవాడ, ఏప్రిల్ 19:

కరీంనగర్ జిల్లా సిరిసిల్ల వద్ద మానేరుపై నిర్మిస్తున్న వంతెన ప్రభుత్వ అశ్రద్ధవల్ల ఇంకా పూర్తికాలేదు. ఇందువల్ల ఇక్కడి 40 గ్రామాల ప్రజలు ప్రతిరోజూ ఇబ్బందులను ఎదుర్కొంటూనే వున్నారు.

6 సంవత్సరాల క్రితం మానేరుపై వంతెన నిర్మాణం ప్రారంభం అయింది. అయితే ఈ వంతెనకు సంబంధించిన కాంట్రాక్టర్‌కూ, ప్రభుత్వానికీ మధ్య విభేదాలు తలఎత్తటంతో కొన్ని సంవత్సరాలుగా నిర్మాణం ఆగిపోయింది.

రాష్ట్రంలో వస్త్రాల ఉత్పత్తి క్షణక్షణీయమైన అభివృద్ధిని సాధించిన సిరిసిల్ల తాలూకాలో సాలీనా 12 కోట్ల రూపాయల వస్త్రాలు ఉత్పత్తి చేస్తారు. పారిశ్రామికంగా సిరిసిల్ల ఇప్పుడే అభివృద్ధి చెందుతూంది. అయితే ఏం లాభం? రవాణా సౌకర్యాలు సరిగా లేనప్పుడు. ఈ ఇబ్బందులను తీర్చమని స్థానికులు ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసుకున్నా ఫలితం శూన్యం.

సంవత్సరాల తరబడి ప్రజలు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని 1976లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మే 2 న ఈ వంతెనకు శంకుస్థాపన చేశారు. రు 44 లక్షల వ్యయంతో ఈ వంతెనని సంవత్సరంలోగా నిర్మించాలని అప్పటి ప్రభుత్వం ఆదేశించింది. అయితే నిర్మాణ మే 1977 లో ప్రారంభమయింది. 13 పిల్లరు నిర్మించాల్సి వుండగా 2 పిల్లరు మాత్రమే నిర్మించగలిగిన కంట్రాక్టర్ కూడ, ప్రభుత్వానికీ మధ్య వివాదం తలఎత్తింది కేవలం పునాదులు నిర్మించడానికి 2 పిల్లరు తీయడానికి దాదాపు పదిలక్షల రూపాయలు వ్యయం చేశారు. అప్పటి వివాదం కారణంగా 6 నెలల నుండి ఇంతవరకు వంతెన నిర్మాణం పూర్తి కాలేదు. కంట్రాక్టర్‌కు ఇచ్చిన కాంట్రాక్టు విషయంలో పొరపాటు ఏర్పడినట్లు తెలిసింది. పని మధ్యలో వదిలేసి కంట్రాక్టర్ క్యాంపు ఎత్తేశారు. స్థానిక శాసన సభ్యులు కూడ ఈ విషయంలో ఎలాంటి చర్యకైనా కలేదు.

మాజీ ముఖ్యమంత్రి చెన్నారెడ్డి కాలంలో కూడ ఈ నిర్మాణం ఒక రూపానికి రాలేదు. 1976 లో ప్రారంభించబడిన ఈ వంతెన నిర్మాణం పూర్తి అయితుంటే సిరిసిల్ల వేములవాడ తాలూకాలు ఎంతో అభివృద్ధి చెందియుండేవి. సిరిసిల్ల నుండి హైదరాబాద్ వెళాలంటే కామారెడ్డి మీదుగా వెళాలి. దీనికి కాలమూ, ధనమూ ఎక్కువౌతుంది. ఈ వంతెన నిర్మాణం పూర్తి అయితే ఇలాంటి ఇబ్బందులేవీ వుండవు.

మానేరుపై తాత్కాలికంగా రు 16 వేల వ్యయంతో ప్రజల సౌకర్యానికై నిర్మించిన మట్టిరోడ్డు వరా కాలంలో కొట్టుకు పోయింది. నిడ్డివేట నుండి సిరిసిల్ల వరకు రు 30 వేల వ్యయంతో నిర్మించిన మట్టిరోడ్డు కూడ వర్షానికి పాడై పోయింది.

ఇలా ప్రభుత్వం వ్యర్థంగా ధనాన్ని ఖర్చు చేయక వంతెన నిర్మాణం త్వరగా ముగిస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు. (హి. స.)

పాకిస్థాన్‌కు నూనె సరఫరాకు ఇరాన్ అంగీకారం

లండన్, ఏప్రిల్ 19:

పాకిస్థాన్‌కు రోజుకు 10 వేలబారెళ్ల నూనెను సప్లయి చేసేందుకు ఇరాన్ అంగీకరించింది. టెహరాన్‌లో ఉభయ దేశాల మధ్య జరిగిన చర్చలలో ఈ ఒప్పందం కుదిరినట్లు టెహరాన్ రేడియో ప్రకటించింది.

1984-85 లో పాలఉత్పత్తి లక్ష్యం 380 లక్షల టన్నులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:

1984-85 లో పాలఉత్పత్తి లక్ష్యం 380 లక్షల టన్నులుగా నిర్ణయం చేసినట్లు వ్యవసాయ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ అరి. వి. స్వామినాథన్ లోక్‌సభలో ప్రశ్న పూర్వకంగా సమాధానమిచ్చారు.



వాగార్జున యూనివర్సిటీ స్నాతకోత్సవంలో తెలుగు పి.హెచ్.డి. చేసి ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణత పొందిన శ్రీమతి వేలాల నీలాక్షి. ఈమె స్వస్థలం బాపట్ల. ప్రస్తుతం అనకాపల్లి కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు.

అరుణ్ శౌరికి మహాలక్ష్మి ట్రస్టు అవార్డు

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 18: పత్రికా నాయకత్వ జర్నలిజంను ప్రోత్సహించేందుకు ఉద్దేశించబడిన ఆచార్య నాగిరెడ్డి మహాలక్ష్మి ట్రస్టు అవార్డులు 1980 సంవత్సరానికి ఆంగ్లంలో శ్రీ అరుణ్ శౌరి (ఇండియన్ ఎక్స్‌ప్రెస్)కి, భారతీయభాషలలో మలయాళ మనోరమకు లభించాయి.

శుక్రవారం నాడు ఇక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి అవార్డులను బహూకరించారు.

కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖ అధిపతి ప్రొఫెసర్ జమీరుద్దీన్ అధ్యక్షత వహించారు.

శ్రీ అరుణ్ శౌరి తరపున హైదరాబాద్ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ న్యూస్ఎడిటర్ శ్రీ ఎల్. డి. నటరాజన్ అవార్డు స్వీకరించారు. మలయాళ మనోరమ తరపున శ్రీ పి. ఎం. మాథ్యూ అవార్డు స్వీకరించారు.



పామ్నూరు హరిజనవాడలో సామాజిక కేంద్ర భవన నిర్మాణానికి మంత్రి శ్రీ గోగినేని నాగేశ్వరరావు శంకుస్థాపన చేసినప్పటి చిత్రం. పక్కన కార్పొరేటర్ శ్రీ ఎ. గోపాలయ్య, మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ పి. [illegible], [illegible] ప్రముఖులను కూడా మీరోజో [illegible]

అమ్మకము

మా వద్ద కోళ్ల పొదుగుకు కావలసిన చేతిపొదిగి అమ్మకమునకు తయారుగా ఉన్నది. కావలసినవారు వేరుగా వచ్చివివరించవచ్చును. వరప్రసాదు (రీడర్స్) 145, టి.హెచ్.రోడ్డు, తండియార్‌పేట, మదరాసు—81.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

పేలం ప్రకటన

శివశాంతి పేపర్ అండ్ బోర్డ్స్ లిమిటెడ్, కరోడ్, ఫార్మ్ లారీ (1962) పి IV యూనిట్ విత్‌డ్రాన్ మోటార్ 673 కొత్త లేకపోవడ్ బోర్ మెట్టర్స్ వివిధమైన సైజులపై డ్రాలిక్ కేస్ కంటెయిలు స్పేర్ పార్ట్స్, బ్యారెల్స్, సోనే వంచులు. టెండర్లు తేదీ 28-4-82న తమ నిల్వ ఆవరణలో పల్లిపాలయంవద్ద అమ్మబడును. పరిశీలనకు ఉ. 9.00 గం.

Galley & Co., Madras—600002

తిరుమల తిరుపతి దేవస్థానములు

హిందూ ధర్మ వేనవి పాఠశాల, హైదరాబాద్.

వేసవి పాఠశాల వార్షిక అభిషేకము (Summer School of Hindu Religion) దినము 9.5.1982 నుండి 23.5.1982 వరకు పక్షము రోజులు హైదరాబాదులో శ్రీ వేంకటేశ్వర వేదాంత వర్ధిని సంస్కృత కళాశాలలో నిర్వహింపబడును. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు (స్త్రీలకు పురుషులకు) ప్రవేశము లభించును, ఆసక్తిగల ఉపాధ్యాయులు తెలుగులో తమ చేతి వ్రాతతో తమ పేరు, చిరునామా, బోధించు విషయము, పాఠశాల, వయస్సు, సంపాదించు తక్కిన వివరాలతోను, తమపాఠశాల అధికారుల అంగీకార పత్రము తోడను ప్రార్థనా పత్రము ఈ క్రింద వుంతకము జేసిన వారికి ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి పది దినముల లోపల పంపవలయును. ఎన్నుకొనబడిన వారికి ఉచిత భోజన సౌకర్యాలు, కొన్ని దేవస్థాన ప్రయోజనాలు, ఏబది రూపాయలు ఇవ్వబడును.

డెప్యూటీ సెక్రటరీ,

హిందూ ధర్మ రక్షణ సంస్థ

తిరుమల తిరుపతి దేవస్థానము బాలాజీభవన్

హనుమాన్‌నగర్ . హైదరాబాద్ – 29.

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

స్పెషల్ ఆఫీసర్‌వారి కార్యాలయం,

(జనరల్ అడ్మినిస్ట్రేషన్ సెక్షన్)

టాంక్‌బండ్ రోడ్, హైదరాబాద్.

No. 1484/GI/71/82 తేది: 16-4-82
No. 7/PRS/82

నోటిఫికేషన్

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ రూల్సులు 1964లోని నిబంధన ప్రకారం మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదుచుకు స్టాండింగ్ కమిటీగా నియామకమగుటకు సంఖ్యగా కార్మిక చట్టంనందు అవకాశం వుండి. కనీసం 10 యేండ్లు బార్ వ్యాపారిగా వుంటూ, లంబాడెంట్ స్టాండింగ్ గల లా పట్టభద్రులుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తుదారులు 55 యేండ్లవయసుకు తక్కువగా వుండాలి. దరఖాస్తులకు చెస్టినెంబరుల్స్ కాపీలు ఇమ్మర్సి లా క్రింది వంతకం దారులకి 5—6—82 నాడు లేదా అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను. దరఖాస్తుదారులు తమ స్వంత ఖర్చులమీద స్పెషల్ ఆఫీసర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు, కమర్షియల్ కాంప్లెక్స్ బిల్డింగ్, టాంక్‌బండ్, హైదరాబాదు వద్దకు ఇంటర్వ్యూనకు హాజరగుటకు తయారుగా వుండవలెను. వీరికి ప్రయాణపు ఖర్చులు చెల్లించబడవు. ఈ నియామకం సంవత్సరం యేండ్ల కాలంవరకు పొడిగించకుండా వుండును. వీరి నియామకం తర్వాత వీరికి కోర్టులకు హాజరగుటకు కేసులకు తప్పకుండా ఫీజులకొరకు వ్యాయవ్యవహారాల సలహా సంప్రదించుటకును, కోర్టు వ్యవహారాలు చూచుటకుగాను నెలకు రు. 250/- లు రిటెనర్స్ ఫీజు చొప్పునకు జర్నలు. ఫీజు చెల్లింపును స్పెషల్ చెప్పిన నిబంధనల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారి జి. ఓ. ఎం. ఎస్. నం. 669 MA, తేది 22—6—1964 నందు తారీఖుచేయబడిన నిబంధనల ప్రకారం క్రమబద్ధం చేయబడును.

దరఖాస్తు ఫారములు అడిషనల్ కమిషనర్, (అడ్మినిస్ట్రేషన్) వారి కార్యాలయం, ఏం. సి. హెచ్., కమర్షియల్ కాంప్లెక్స్ బిల్డింగ్స్, ట్యాంక్ బండ్ రోడ్ హైదరాబాదు వారివద్ద ఏ పని రోజునందైనా ఉచితంగా పొందవచ్చును.

స్పెషల్ ఆఫీసర్, ఏం. సి. హెచ్.

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

టాంక్ బండ్ రోడ్, హైదరాబాద్,

No. 567/EO/82 తే 16—4—82
No. 6 PRS/82.

నోటిఫికేషన్

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు ఆఫీసు, కమర్షియల్ కాంప్లెక్స్ టాంక్‌బండ్, హైదరాబాదు వద్దనుగల క్యాంటీనుకు లా క్రింద గల నియమ నిబంధనలకు లోబడి 22—4—1982 నాడు సా. 3. గం. లకు వేలం వేయబడును.

1. ప్రతిపాటదారుడు క్యాంటీను వేలం వేయబడు మొత్తం సుమారు 1000/- లను డిపాజిట్ చేయవలెను. దీనిని పాటదారుని తరపున వేలం గెల్చినంచిన తర్వాత తిరిగి చెల్లించబడును లోభం మాత్రమే అంగీకరించబడును. పట్టు పరిపక్వతలయందు చెక్కులు అంగీకరించబడవు.

2. ప్రథమమైన వ్యక్తి యొక్క అధికారపత్రమును మేజిస్ట్రేటు లేదా రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వపు గజిటెడ్ అధికారిచే ఆమోదించ చేయబడిన పత్రాన్ని పాటదారుడు తప్పనిసరిగా పాటలో పాల్గొనుటకు అనుమతింపబడరు.

3. పాట ఎవరి పేరున అంగీకరించబడినదో ఆ వ్యక్తి అతని పాటను అంగీకరించిన మరుసటి రోజులోగా 3 నెలల అద్దెకు సమానమైన మొత్తమును దరఖాస్తు రూపేణా క్రింద లోపలగా గాని లేదా బ్యాంకు డ్రాఫ్టు ద్వారా గాని చెల్లించవలెను. లేని పక్షంలో అతనిచే చెల్లించబడిన డిపాజిట్ మొత్తం స్వాధీనపరచుకోబడి, వేలం రద్దుచేయబడును.

4. పాటను అంగీకరించిన తర్వాత పాటదారునికి ఎలా విధంగా వ్రాతపూర్వకమైన అంగీకారం తెలియజేయబడినదో, పాటదారుడు అనంతరమైన తరువాతనూ 3 రోజులలోగా చెల్లించవలెను.

5. పాటదారుడు వేలం యొక్క అన్ని నియమాలు నిబంధనలకు అంగీకరించవలెను.

6. పాటదారుడు తమకు నిబంధనలు నిర్ణీత [illegible] గుత్తా వప్పజెయవలెను.

7. వేలం అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు అధికారం గల స్పెషల్ ఆఫీసర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ వారి నిర్ధారణకు లోబడి వుంటుంది వేలం వుండగలదు.

8. స్పెషల్ ఆఫీసర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ వారికి [illegible] వేలంను వాయిదా వేయుటకు అధికారం కల్గియున్నారు.

9. ప్రయోగం చేసికొనుటకు పాటకు మూడు యేండ్ల కాలం మాత్రమే వుండును.

10. గుత్తదారుడు స్పెషల్ ఆఫీసర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ వారిచే ఆయా పరిమాణంనకు అంగీకరించిన దర కంటే ఎక్కువగా వార్జి చేయరాదు.

స్పెషల్ ఆఫీసర్,

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna. Phones: 36992, 35867

ప్రకటన

ఎంట్రెన్స్ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించుటలో గత 5 సం.గా ప్రఖ్యాతి గాంచినవన్న.

రవి ఫార్మేషన్స్, 4/7 బ్రాడీపేట, గుంటూరు-2 పేర 25వ తేదీలోగా రు. 10 ఎం. ఒ. చేసి సీటు రిజర్వు చేసుకోండి.

జ్యోతిషం

పేరు తండ్రి పేరు, పండు పేరు వయసు రాయండి వంశరీత్యావస్తున్నకేరళశాస్త్రంలో వృత్తివ్యాపారం, ఉద్యోగం, స్త్రీ సుఖం, లాటరీ, ధనలబ్ధిస్థానం 12నెలల ఫలితం వి.పి.పంపబడును. రు.2.40 పై.ఎం.ఆర్.ఓ. (వి.పి.) భోజనం, పాత్రురు పేట, గుంటూరు.1.

10—13 సం. మధ్య వయసుగల బాలబాలికలకు ఇండియా గవర్నమెంట్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలకు.

మే 1 నుండి

క్లాసులు ప్రారంభం

చేనేత సెలవు: అనంతపురం జూన్ 1వ

స్కూలు పునఃప్రారంభం

నర్సరీ, 1 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు

పూర్తి వివరములకు వేంటనే వ్రాయండి.

శ్రీ విద్యా విహార్

లలితానందనగర్, రింగ్‌రోడ్, గుంటూరు—6

మ.రా.శ్రీ నందికొట్కూరు

డి. ము. కోర్టులో O.S.130/8

ఆంధ్రా బ్యాంక్, నందికొట్కూరు. —వాది

vs

1. వాకిటి మాన్న
2. పారిజన పుల్లన్న, S/o ఎర్రన్న
3. బషిరాపొమ్మిడి S/o భద్రేబీజపొమ్మిడి
4. పారిజన నాగన్న S/o పు శేషన్న.
5. పాలి రామయ్య, సి-అలంపూరు గ్రామం, అలంపూరు (తాలూకా) —ప్రతివాదులు

పై నెంబరులో ప్రతివాదుల పైన వాకి రాబట్టుటకుగాను పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు విషయం 2, 3. 4, ప్రతివాదులకు తెలియజేయుటకు గాను, 27—4—82వ తేదీ వాయిదా వున్నది. కాన సదరు ప్రతివాదులు పై కోర్టులో ఉదయం 10 గంటలకు ఖుద్దుగ గాని, వకీలు ద్వారా గాని హాజరై తమ అభ్యంతరాలు తెల్పుకోవచ్చును. లేని యెడల వీరి పరోక్షములో తీర్పు నిర్ణయించబడును.

శ్రీ ఎన్. రామకృష్ణయ్య

నాంపల్లి: వాదితరపు అడ్వకేటు
27—4—82 నందికొట్కూరు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీస్ నెం. 1/82

తేది 8—4—1982

ఈ దిగువ వివరించిన పనులకొరకు డిస్టింక్షన్ ఇంజనీర్, జస్ట్ స్ట్రక్చర్, 18 మిల్టర్స్ రోడ్, బెంగళూరు కంటోన్మెంట్ 560046 వారిచే 24.5.1982 న మ. గం. 3.00 ల వరకు సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అదే రోజున మ. గం. 3.30 లకు తెరవబడును. ఇవి పనులకు డి. 24.5.1982 న మ. గం. 12.00 ల తరువాత అమ్మబడే టెండరు ఫారాలపుంచి పొందబడునట్లు.

బెంగుళూరు సిటీ — గుంతకల్ మెయిన్ లైన్ సెక్షన్ — బ్రాడ్‌గేజికి మార్పు — హిందూపూర్ డివిజన్ — అయ్యప్ప పనులు (రతిపాదిత ట్రాన్సిట్ ఫ్లాట్ ఫారం నిర్మాణం, అయ్యప్ప పనులు మార్పు, లింగ్ యార్డ్‌నందు కాండ్ బల్లాస్టు పనులు.

డ్రయునేజి సిబ్బందిని తగ్గించే యోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 19 : డ్రయునేజీ పథకాల నిర్వహణ క్రింద ఉన్న సిబ్బందిని కొందరిని తగ్గించాలనే ఆలోచన ఉన్నది. డ్రయునేజీ పథకాలు సక్రమంగా అమలు జరగడం లేదని, పనులు ముందుకు పోవడంలేదనే విమర్శలు ఉన్నాయి.

డ్రయునేజీ పథకాల అమలులో కొన్ని తుర్వినియోగాల ఆరోపణలు కూడా ఉన్నాయి.

వివిధ డివిజన్‌లలో 81—82 లో 40 మందిని వర్కర్స్ పేసిపట్టు బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు ఇక్కడ తనను కలసిన విలేకరులకు చెప్పారు.

మంత్రి కమిటీ [illegible] పనులపరిశీలించి చాలావరకు పథకాలు జరిగాయని 1969 నుంచి [illegible] కోట్లు వ్యయ పరచబడిందని ఆయన చెప్పారు.

కృష్ణా గోదావరి డెల్టా రైతులు రు. 37 కోట్లు పెన్సు క్రింద చెల్లించారని, ఈ పెన్సులు సరిపడ మేనింగ్ గ్రాంటో ఇస్తామన్న ప్రభుత్వం ప్రకటన ఇంతవరకు అమలులోనికి రాలేదని ఆయన తెలిపారు.

సాగు నీటి పారుదల పథకాలతో పాటు, డ్రయునేజి పథకాలను కూడాపాంచుకొనక పోవడంవల్ల ఈ సమస్య ఆవరించి నట్టు తేలిందని ఆయన అన్నారు.

చేసిన పనులు చెల్లించేటప్పుడు కొత్త సమస్యలు పుట్టుకు రావడం, మరమ్మతులు చేసినవి తిరిగి మరమ్మతులు దశకు రావడం కూడా కారణమని ఆయన అన్నారు.

81—82 లో రు. 6 కోట్లు పైగా వ్యయపరచబడిందని, 82—83కి కనీసం రు. 10 కోట్లు అవసరమని ప్రభుత్వానికి చెప్పగా బడ్జెట్ క్రింద నాలుగున్నర కోట్లు, అదనంగా ఒకటిన్నర కోటి ఇస్తామని ప్రభుత్వం తెలిపిందని ఆయన చెప్పారు.

అసలు పనులు జరగని భీమ రివర్, అల్లబండ, భట్లపోలు డ్రయిన్ల మరమ్మతులు ఈ ఏడాది చేపట్టాలని ఆలోచిస్తున్నామని ఆయన తెలిపారు.

ఎస్. ఆర్. ఇ. టి. నిధుల నుంచి రు. 60—70 లక్షలు కేటాయించగలమని కలెక్టర్లు ముందుకు వచ్చినప్పటికీ 81—82 లో 5—6 లక్షల రూపాయలుమించి ఖర్చుపెట్టలేక పోయామని, ఈ ఏడాది ఆ విధంగా నిధులు కేటాయించబడితే పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నామని శ్రీ రాజు చెప్పారు.

నల్లమడ డ్రయిన్ పథకం నాలుగు సార్లు కోట్ల వ్యయంతో పాక్షికంగా మాత్రమే అమలు జరిగిందని, ఈ ఏడాది పాగర్ విభాగంవారు రు 80 లక్షలతో ఆ పనులను చేపట్టారని ఆయన తెలిపారు.

విశ్వాపు ఆవలి అంచు నిర్ధారణ కాగలదా?

ఆంగ్లో—ఆస్ట్రేలియన్ ఖగోళ శాస్త్రజ్ఞుల బృందం, విశ్వపు చివరి అంచు ఇదివరకే గుర్తించబడిందనే మాట యదార్థం కాదని త్రోసిపుచ్చే ఒక సమస్యను సుదూర అంతరిక్షంలో కనుగొన్నారు. అమితమయిన వేడి వాయువును నిక్షిప్తం చేసే "క్వాసార్" అనబడే పెద్ద గోళాన్ని వారు కనుగొన్నారు. ఇప్పటికి ఇటువంటి "క్వాసార్"లు 200 పైగా ఇంతవరకు కనుగొనబడినవి.

కొత్తగా గోచరించిన యీ "క్వాసార్"ను 3 సి ఎస్ 2000 పై నెస్ 330 అని వ్యవహరిస్తారట అని ఈ ఖగోళ శాస్త్రజ్ఞుల బృందం ప్రతినిధి తెలిపారు.

"విశ్వపు అంచు అనేది ఏమయినా ఉంటే, అది విశ్వదుంగా ఈ 'క్వాసార్'కు అవతల ఉండాలి", అని ఆయన అన్నారు. ఇప్పుడే కనుగొనబడిన యీ "క్వాసార్" భూమినుంచి 18 వేల మిలియన్ కాంతి సంవత్సరాల దూరంలో ఉంటుందని అంచనా వేశారు. ఈ "క్వాసార్"ల స్వరూపం ఇదమిత్థంగా తెలియదు.

ఆస్ట్రేలియాలో 6 సంవత్సరాలు కష్టపడి ఆస్ట్రేలియన్, మరియు రేడియో టెలిస్కోప్‌లతో డాక్టర్ ఆర్. సి. జే (రాయల్ అబ్జర్వేటరీ — ఎడింబర్గ్)కు చెందిన నాలు డాక్టర్ బ్రూస్‌పీటర్‌సన్ (ఆస్ట్రేలియా జాతీయ విశ్వవిద్యాలయ పునర్నిర్మాణ్‌లో అబ్జర్వేటరీకి చెందినవారు) పరిశోధించిన ఫలితంగా విశ్వంలోని ఇప్పటి వరకు అత్యంత దూరపు వస్తువు అనదగు యీ కొత్త క్వాసార్ కనుగొనబడింది. ఈ బృందంలో ఆస్ట్రేలియాలోని కామన్వెల్త్ శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనా సంస్థకు చెందిన డాక్టర్ డేవిడ్ జాన్‌సే కూడా ఉన్నారు. ఈ పరిశోధన విశ్వపు పరిమాణం గురించీ వయసు గురించీ కొత్తగా చర్చకు దారి తీయగలదని భావిస్తున్నారు. క్వాసార్‌ల స్వభావం గురించి కూడా చర్చ జరగవలసివచ్చు. సౌరకుటుంబం ఏర్పడక ముందే క్వాసార్ ఉండి తీరాలని భావిస్తున్నారు. ఇప్పుడు చాలా దూరాన ఉన్న క్వాసార్‌లను కనుగొనటం ఏలాగో తమకు తెలిసిందని, భూమికి ఇంకా బాగా దూరాన ఉండే మరికొన్ని క్వాసార్‌లను కనుగొనగలమని భావిస్తున్నామని యీ ఆంగ్లో ఆస్ట్రేలియన్ ఖగోళ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

ఇదివరకు తెలిసిన క్వాసార్‌కంటే దూరాన ఉండే క్వాసార్ కోసం శాస్త్రజ్ఞులు 10 ఏళ్లుగా శోధిస్తున్నారు. ఇదివరకటి అతిదూరంలోని క్వాసార్ 1972లో కనుగొన్నారు. అది భూమినుంచి దాదాపు 16 వేల మిలియన్ కాంతి సంవత్సరాల దూరంలో ఉంది.

దూరానికి అనుగుణమయిన "వేవ్ లెంగ్త్"ను లెక్కచేయగల "రెడ్‌షిఫ్ట్" ఉపయోగించడం ద్వారా భూమి నుంచి క్వాసార్‌ల దూరం లెక్క వేస్తారు.

గ్రామ విస్తరణ అధికార్ల శిక్షణ

జమ్మలమడుగు, ఏప్రిల్ 19:

ఆయకట్టు అభివృద్ధి శాఖ వ్యవసాయాధికారి శ్రీ సి. యు యోగీశ్వర రావు, గ్రామ విస్తరణాధికారుల తర్ఫీదు తరగతులను యిటీవల నిర్వహించారు.

వారు ఉపన్యసించుతూ, రకరకాల వంటకాలు కాలములో, పైలవరం ఆయకట్టు క్రింద 3000 ఎకరములు వేరుశనగ, నువ్వులు కొబ్బరి మరియు యితర పైరులు వేసియున్నారని తెల్పారు. అభ్యుదయ కర్షకులు, ఆయకట్టు అభివృద్ధిశాఖ అధికారుల సలహా మేరకు 400 ఎకరముల వేరుశనగ పంటలో "వెరైటీ" అను మందుతో విత్తన శుద్ధి, 500 ఎకరములలో "రైజోబియం కల్చర్" మందు వాడియున్నారని తెల్పారు. వేరుశనగ పైరులో 45 రోజులలో 200 కె. జి. యు "జిప్సమ్" వేయుంచవలసినదిగా శ్రీ రావు గారు గ్రామ విస్తరణాధికారులకు సూచన ఇచ్చారు. వేరుశనగ పంటకు అన్నటబట్ట ఆకుమడత తెగులు నోకి నందున "బి. హెచ్. సి. 10 శాతం ఎకరమునకు 8 నుండి 10 కి.జి.ల లేక "థైమెథియాన్" 300 మిల్లి మీటర్లు 200 లీటర్ నీటిలో కలిపి చల్లించవలసినదిగా కోరారు. వేరుశనగ పంటకు తగుమాత్రము నీరు కలిపినచో ఎక్కువ దిగుబడి పొందవచ్చునని, రైతులకు తెలియజేయవలయునని వ్యవసాయాధికారి గ్రామ విస్తరణాధికారులను కోరారు.

ఒంటిమిట్టలో పోతన శత జయంతి

ఒంటిమిట్ట గ్రామములోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానమున ఈ నెల 2, 3 తేదీలలో పోతనామాత్యుని వందశత జయంతి ఉత్సవముల సందర్భముగా దాక్షిణ పుట్టపర్తి నారాయణాచార్యులు సభను ప్రారంభము చేసిరి. సభకు జోనల్ చీఫ్ ఇంజనీరు విద్యుత్ శాఖ కదపవారు అధ్యక్షత వహించిరి. ముఖ్యవక్తగా మద్రాసు వాస్తవ్యులు శ్రీ వి. వేణుగోపాలరావు సాక్షాత్, సుందరకాండను గురించి, రామావతారమును గురించి ఉపన్యసించిరి. శ్రీ కె. వి. ఆర్. జోగారావు పోతనామాత్యుని భాగవత ప్రశక్తిని, భాగవత పద్యములను గురించి వివులముగా ఉపన్యసించిరి. దాక్షిణ పుట్టపర్తి నారాయణాచార్యులు భాగవతము నుగురించి, పద్యరచనను గురించి మాట్లాడారు.

ప్రవర్తనానియమావళి: షక్‌ధర్‌కు బి.జె.పి. విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 :

శ్రీ యల్. కె. అద్వానీ నాయకత్వంలో నలుగురు బి. జె. పి. పార్టీ ప్రముఖులు ఎన్నికల కమిషనర్ శ్రీ షక్‌ధర్‌ను కలుసుకుని, ఎన్నికలకు సంబంధించి కమిషనర్ ప్రకటించిన ప్రవర్తనా నియమావళిని సత్వరం అమలు చేయాలని కోరారు.

ప్రభుత్వ సిబ్బందితో నిమిత్తం లేకుండా ఎన్నికల కమిషనర్ ఉత్తర్వులు త్వరలోనే అమలుచేయ నీలున్న పరిమావళి భాగాలను సాధ్యమైనంత త్వరలో అమలు చేయాలని బి. జె. పి. నాయకులు శ్రీ షక్‌ధర్‌కు సూచించారు.

పాకిస్తాన్‌లో దేశద్రోహుల విచారణ

ఇస్లామాబాద్, ఏప్రిల్ 19:

పిబ్రవరినెలాఖరు నుండీ ఇంతవరకు పాకిస్తానిక ప్రభుత్వం సంఘ వ్యతిరేకులు ప్రభుత్వ శత్రువులుగా వర్గీకరించి అరెస్టు చేయించిన కొన్నివేల మందిలో 430 మందిపై త్వరలోనే ప్రత్యేక కోర్టులలో విచారణ ప్రారంభం అవుతుందని పాక్ అంతరంగిక శాఖ మంత్రి సుహమ్మద్ షా మీడియాకు తెలిపారు.

ఒక బ్రూన్ గ్రంథాన్ని తొలచి అందులో ప్రేలుడు పదార్థాలు పట్టుకెళుతూ ఒక వ్యక్తి పి. ఐ. ఎ. లో పట్టుబడడం ఆ తరువాత ఏ అరెస్టులు జరిగాయి.

మంత్రివర్గం బర్తరఫుకు భారతీయ జనతా డిమాండ్

హైదరాబాదు, ఏప్రిల్ 19 :

అంతర్జాతీ కుమ్ములాటల్లో నిరంతరం సమగ్రమైన అవినీతి ఎడలతో నిండిన వెంకటాపురం మంత్రివర్గంతో ఇందిరా కాంగ్రెసు రాష్ట్రంలో పనిచేయడం మానాలనీ ఈ మంత్రివర్గాన్ని వెంటనే బర్తరఫ్ చేయవలసిందిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గం డిమాండు చేసింది.

గత నాలుగు సంవత్సరాలలో ఇద్దరు ముఖ్యమంత్రులు మారడం, ముఖ్యంగా శ్రీ అంజయ్యను బదివ్యక్తులు పనిచేసిన విధానం ప్రజాస్వామ్యానికి ఇందిరా కాంగ్రెసు ఎలాంటి విలువలు ఇస్తున్నదో తెల్పుతున్నదని కూడా కార్యవర్గం అభిప్రాయపడింది రాజకీయ తీర్మానంలో పేర్కొన్నారు.

కార్యవర్గ తీర్మానాలను రాష్ట్రీయ అధ్యక్షుడు శ్రీ పి. వి. చలపతిరావు పత్రికలకు విడుదల చేశారు.

వచ్చిన ప్రతి ముఖ్యమంత్రి స్వల్ప మైన పాలన యిచ్చారని ఒకవైపు ప్రజలకు విశ్వాసం చెప్తూనే, మరోవైపు అవినీతి ఆరోపణలున్న శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి, శ్రీయుతులు ఎన్. జనార్దన్ రెడ్డి, పి. జనార్దన్ రెడ్డి, జి. వెంకటస్వామి, యం. బాగారెడ్డి లను మంత్రివర్గంలో చేర్చుకుంటూ వున్నారని కూడా ఆ తీర్మానంలో విమర్శించారు.

అవినీతి ఆరోపణలుండడం మంత్రి పదవుల్లో కొనసాగేందుకు ఇందిరా కాంగ్రెసులో అర్హతనున్నట్టున్నదని కూడా అందులో పేర్కొన్నారు.

"విశాఖ ఉక్కు కర్మాగారం" పేరును "రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్"గా మార్చుగా రాష్ట్ర ప్రభుత్వం చేతులు ముడుచుకొని కూర్చొన్నదనీ, బొగారో, దుర్గాపూర్, పెలంలోని ఉక్కు కర్మాగారాలకు అదే పేరు కొనసాగుతుండగా మన రాష్ట్ర ప్రజల మనోభావాలను కేంద్రం దెబ్బతీసి పేరు మార్చడాన్ని భారతీయ జనతా పార్టీ సహించబోదని విశాఖ ఉక్కు కార్మికులకు పేరు పెంటనే మార్చవలసిందిగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుందని అందులో హెచ్చరించారు.

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు వెంటనే ఎన్నికలు ప్రకటించకపోయినపక్షంలో పౌర సమాజ ఆందోళనకు ఉపక్రమించవలసి వస్తుందని కూడా హెచ్చరించారు.

"తెలుగుదేశం" పార్టీ ఎడల తమ వైఖరి తెలుపమని అడిగగా, ఈ విషయంలో కొన్ని మౌలిక సమస్యలపై ఆ పార్టీ దృక్పథం ఇంకా స్పష్టం కాలేదని శ్రీ చలపతిరావు తెలిపారు.

"తెలుగుదేశం" పార్టీ వల ఇందిరా కాంగ్రెసుకు కేంద్రం జరగగలదని తాము భావిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

(హి. స.)

లోకేష్ కార్యకర్తలపై పోలీసుల జులుం : ఎం. ఎల్. ఎ. ఆరోపణ

హైదరాబాద్, ఏప్రిల్ 19 :

రాష్ట్రంలోని లోకేష్ కార్యకర్తలపై పోలీసులు రకరకాల కేసులు నమోదు చేసినవారిని చిత్రహింసలకు పెడుతున్నారని లోకేష్ పార్టీ రాష్ట్రనాయకులు, శాసన సభ్యుడు శ్రీ పి. జనార్దన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెసు (ఐ) పార్టీ విధానాలను తీవ్రంగా విమర్శించారు.

ఉస్మానియా యూనివర్సిటీ పట్టభద్రుడు లోకేష్ కార్యకర్త అయిన శ్రీ రాజేందర్‌రెడ్డిని గత 8 నెలల్లో రెండుసార్లు పోలీసులు నిర్బంధించి, మొదటిసారి చిత్రహింసలకు గురిచేసి సామాగ్రి కలిగియున్నారని, రెండవ సారి నిర్బంధించినప్పుడు ఆడపిల్లలను ఏడిపిస్తున్నట్లు కేసులు పెట్టారని, తర్వాత కోర్టువారు మార్చి 25 న శ్రీ రాజేందర్ రెడ్డిని విడుదల చేసినట్లు శ్రీ జనార్దన్ రెడ్డి వివరించారు.

శ్రీరాజేందర్ రెడ్డిని నిర్బంధించుటకు అసలు కారణము రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ళ నందాయితీ సమితి ఎన్నికల్లో లోకేష్ అభ్యర్థికి పని చేయుట మాత్రమేనని, దీని వెనుక మంత్రులు శ్రీయుతులు జి. వెంకటస్వామి, పి. జనార్దన్‌రెడ్డిల హస్తము వున్నదని శ్రీ జనార్దన్ రెడ్డి పలేకుండుకు తెలిపారు.

ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వ పాలనలో వెనుకబడినవర్గాలకు, హరిజనులకు రక్షణలేకుండాపోతున్నదని, రోజుకు రోజుకు మితిమీరిపోతున్నదని, పోలీసు అధికారులుకూడా నిర్బంధాలు చాలా అధ్యంగా ప్రవర్తించుట జరుగుచున్నదనీ, దీన్ని తీవ్రంగా పరిగణించవలసిన విషయమని శ్రీ రెడ్డి అన్నారు.

(హి. వ.)

మహేంద్రతనయపై ఆనకట్ట నిర్మాణ పథకం పరిశీలన : తులసీదాస్ వెల్లడి

శ్రీకాకుళం, ఏప్రిల్ 19: శ్రీకాకుళం జిల్లాలో మహేంద్ర తనయ నదిపై ఆనకట్ట నిర్మాణం జరపాలన్న ప్రతిపాదనపై ఇంజనీరింగు శాఖ అధికారులతో ప్రాజెక్టు పరిశీలన జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించినదని రాష్ట్ర మధ్య తరహా నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ మజ్జి తులసీదాస్ ఈ నెల 15 వ తేదీన ఇక్కడ విలేకరులతో చెప్పారు.

మహేంద్రతనయ నీరు వంశధారతో కలసి వృథాగా సముద్రంలోకి పోతున్నదని ఈ జిల్లాలోనే నది పై ఆనకట్ట నిర్మించడం వల్ల మందస, సంతేలు, ఇచ్ఛాపురం, పాతపట్నంతాలూకాలకు ప్రయోజనం కలుగుతుందని మంత్రి తెలిపారు. అంతేకాక ఈ పథకం వల్ల మహేంద్ర తనయ నీరు వంశధారకు ఎక్కువగా చేరకుండా వుంటుందని దాని వల్ల వంశధారకు వరద ఉధృతి తగ్గుతుందని మంత్రి అన్నారు. జిల్లాలో ఇతర చిన్న నీటి పారుదల ప్రాజెక్టుల విషయంలో పరిశీలన జరపాలని అధికారులు కోరినట్లు ఆయన చెప్పారు.

వంశధార ప్రాజెక్టుకు హెచ్చు నిధులు

ఈ ఆర్థిక సంవత్సరంలో వంశధార ప్రాజెక్టు ఎడమ కాలువ త్రవ్వకానికి ముందుగా కేటాయించిన రు. 3 కోట్లు కాక అదనంగా మరో రు. 2 కోట్లు మంజూరు చేయాలని తాను చేసిన సూచనను ముఖ్యమంత్రి సూత్రప్రాయంగా అంగీకరించారని శ్రీ తులసీదాస్ తెలిపారు.

ఆలాగే వంశధార ప్రాజెక్టు రెండవదశ విషయంలో ఒరిస్సా ప్రభుత్వం అంగీకారంతో నిమిత్తం లేకుండా ప్రాజెక్టు చేపట్టే అవకాశం గురించి పరిశీలిస్తున్నామని ఈ విషయంలో అధికారులు చేసిన సూచనలను కూలంకషంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి వివరించారు.

వంశధార ప్రాజెక్టునకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత నిస్తున్నదని ఆయన అన్నారు.

మధ్యతరహా నీటి పారుదలశాఖకు రాష్ట్ర బడ్జెట్‌లో రు. 14.25 కోట్లు కేటాయించడం జరిగిందని ఈ మొత్తాన్ని రు. 30 కోట్లకు పెంచడం అసాధ్యమని తాను చేసిన సూచనను ముఖ్యమంత్రి సూత్రప్రాయంగా అంగీకరించారని మంత్రి శ్రీ తులసీదాస్ చెప్పారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 31 మధ్యతరహా ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణ దశలో వున్నాయనీ వాటిలో పొచ్చంపాడు ఇందుమింకు పూర్తి అయ్యే దశలో ఉన్నవి అని తెలిపారు.

(కం)

ఏలూరు పాతబస్టాండును మూసివేయవద్దని హెచ్చరిక

ఏలూరు, ఏప్రిల్ 19 : ఇక్కడ మున్సిపాయంత్రం జరిగిన ఏలూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాత బస్టాండు ఉన్న స్థలం గురించి తర్జన భర్జనలు జరిగిన తర్వాత చైర్మన్‌గా రిచ్చిన సమాధానంతృప్తికరంగా లేకపోవడంతో తెలుగుదేశం పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు క్రియుతులు కె. రవిప్రసాదరావు, బోసు, పి. నారాయణరావులు పత్రికలకు ఒక ప్రకటనలో ఇలా తెలియజేశారు:

ఏలూరునడిబొడ్డులో ఉన్న పాత బస్టాండు ప్రదేశాన్ని ఆర్.టి.సి. వద్దనుండి ఏలూరు మున్సిపాలిటీ తిరిగి కొనుగోలు చేయడానికి సన్నాహాలు చేయడం వల్ల మేము తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాము. ఏదోవిధంగా పాత బస్టాండులో ఆర్.టి.సి. బస్సులు ఆగకుండా చేయాలని ప్రయత్నిస్తున్న కొందరు తెలివిగా నన్నుతున్న వలలోమున్సిపాలిటీ చిక్కుకుంటే, కౌన్సిలు ప్రజాభిమానాన్ని కోల్పోగలదని హెచ్చరిస్తున్నాము. ఆర్. టి. సి. అధికారులు గతంలో పాత బస్టాండునుమూసివేయాలని నిర్ణయించినప్పుడుకూడా ప్రజలు అఖిలపక్ష కమిటీరూపంలో తీవ్రఆందోళనలు, ఆమరణనిరాహారదీక్షలుసాగించి ఈబస్టాండును పునరుద్ధరించిన విషయాన్ని ఈ సందర్భంలో మున్సిపల్ చైర్మన్ గారు గుర్తుంచుకోవాలి. ప్రజలను తీవ్ర ఇబ్బందులపాలు చేసే ఈ ప్రతిపాదనను వెంటనే విరమించకపోతేలోకం క్షేమం ఇందుకు విరసనగా ప్రజా ఉద్యమం నిర్వహించగలదని హెచ్చరిస్తున్నాము(వ్య.వి.)

నెల్లూరు జిల్లాలో గృహ నిర్మాణ పథకాల పురోగతి

నెల్లూరు, ఏప్రిల్ 19 : అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇక్కడ 165గృహాల నిర్మాణ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు శ్రీ కె. పాల్. బాబు అంకుస్థాపన చేశారు. వేద చెరుకూరులో కూడా మరో జాలికి ఆయన అంకుస్థాపన చేశారు.

ప్రతి ఇంటికి రు. 4వేల ఖర్చుతో నిర్మిస్తారని, నిర్మాణ రుసుం రు. 250 అని కలెక్టరు చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన సభకు స్థానిక శాసన మండలి సభ్యుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ సభలో శాసనసభ్యుడు శ్రీ వి.డి. శేషారెడ్డి, ఆర్. డి. చైర్మన్ శ్రీ వెంకటసుబ్బయ్య మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్. మాలకొండయ్య మాట్లాడారు.

ఇనవయ్యపాలెం హరిజనవాడలో 36 ఇళ్ళగల కాలనీకి కోవూరు సమితిఉపాధ్యక్షుడు శ్రీ కె. శ్రీరంగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు కోవూరు సమితి అధ్యక్షుడు శ్రీ నై. మోహనరావు అధ్యక్షత వహించారు.

విడవలూరులో సమితి అధ్యక్షుడు పారి జనులకు ఎనిమిది ముర్రా జాతి గేదెలను పంపిణీ చేశారు.

విడవలూరులో కస్తూరిబా గాంధి మహిళా మండలిలో కుటుంబనియంత్రణ శిక్షణ కేంద్రానికి బి.డి.ఒ. ప్రారంభోత్సవం చేశారు.

కోవూరు సమితిలోని వివిధ గ్రామాలలో జరిగిన సభలలో అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

జిల్లావైద్య, ఆరోగ్య శాఖవారిచే ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఇక్కడ జరిగింది. వృద్ధుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. సంజీవరావు కోరారు. ఈ సభకు జి. వి. అధ్యక్షుడు శ్రీ ఆరేపల్లి వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ ఎం. సేతుమాధవరావు స్వాగతం చెప్పారు. శ్రీ సి. ఆయోధ్యరామయ్య వందన సమర్పణ చేశారు. (వ్య. వి.)

నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశంలో కలెక్టరు పై ధ్వజం

నెల్లూరు, ఏప్రిల్ 19 : నెల్లూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంజిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించేందుకు ఈనెల 16 వ తేదీన ఇక్కడ జరిగింది.

ఇందుకూరుపేట సమితి అధ్యక్షుడు, జిల్లా పరిషత్తు సభ్యుడు శ్రీ లసంభక్తవత్సలరెడ్డి పత్రికలవారితో మాట్లాడుతూ, సమావేశం ఏ సమస్య లేకుండానే ఆకస్మికంగా ముగిసిందని చెప్పారు.

ఈసారి సమావేశానికి రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి హాజరు కాకపోవడం రాజకీయ వర్గాలకు ఆశ్చర్యం కలిగించింది.

నిన్నటి సమావేశానికి పరిషత్ అధ్యక్షుడు శ్రీ వెంకట సుబ్బయ్య అధ్యక్షత వహించారు. వేదికపై కోస్తా ఆంధ్ర అభివృద్ధి, పరిశ్రమల సంఘం అధ్యక్షుడు శ్రీ పెళ్లకూరు రామ చంద్రారెడ్డి జిల్లా కలెక్టరు శ్రీ కె. బాబు, జాయింట్ కలెక్టరు శ్రీ టి. పి. పాండురంగం ఆసీనులైనారు.

సభ్యులు అడిగిన ప్రశ్నలకు జిల్లా అభివృద్ధి శాఖాధికారి పద్దనుంచి సమాధానాలు రాలేదు. జిల్లా కలెక్టరును మాజీ మంత్రి శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి, శాసన సభ్యుడు శ్రీ జి. సుందరరామయ్య, ఆనం భక్తవత్సలరెడ్డి, ప్రభృతులు విమర్శించారు. పత్రికల వారిని ఈ సమావేశానికి ఎందుకు రానివ్వలేదని కూడా ప్రశ్నించారు.

జిల్లా కలెక్టరు చైతన్యపై తీవ్ర వాగ్వివాదం జరిగిన అనంతరం సమావేశం అర్ధాంతరంగా ముగించ బడింది. (వ్య.వి.)

పలివెందుల పాలిటెక్నిక్ కాలేజీలో వర్క్‌షాప్ కాంప్లెక్సు

కడప ఏప్రిల్ 19 :

పలివెందులలోని వై. ఎస్. రామరెడ్డి పాలిటెక్నిక్ కాలేజీలో రు. 3 లక్షల వ్యయంతో నిర్మించిన వర్క్‌షాప్ కాంప్లెక్స్‌కు సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి ప్రారంభోత్సవం చేశారు. శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇచ్చే ఉద్దేశ్యంతో ప్రయివేట్ సాంకేతిక కళాశాలలు ప్రారంభించబడినాయన్నారు. ఇందువల్ల విద్యార్థులు భవిష్యత్‌లో స్వయం ఉపాధి పథకాలు చేపట్టేందుకు ఎంతో దోహదం కాగలదన్నారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణతో మెలగాలని ఆయన సలహా ఇచ్చారు.

సభకు అధ్యక్షత వహించిన ఎత్తైనజలాశయ మంత్రి డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి ప్రసంగిస్తూ, ఈ కళాశాల హేతుప్రతిపత్తిగలకళాశాలలో ఒకటన్నారు గతంలో జరిగిన పరీక్షలలో విద్యార్థులు గుంచి ఫలితాలు సాధించినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని, మాజీ శాసనసభ్యుడు శ్రీ సి. జాలిరెడ్డి సూచించారు. శ్రీ టి. లక్ష్మీరెడ్డి, డా॥ సోమిరెడ్డి, శ్రీ ఓబులరెడ్డి కూడా మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వై. ఎస్. వివేకానంద రెడ్డి వార్షిక నివేదిక చదివారు. ప్రిన్సిపాల్ శ్రీ సి. ఎన్., మోహన్ ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు. (కం)

వనితలకి మంచి అవకాశం!

జంట నగరాలలో

వనితల సమస్యలు

హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో వనితాలోకం ఎన్నో రకాల సమస్యలు ఎదుర్కొంటోంది.

వీటిని నలుగురి దృష్టికి తీసుకువస్తే అవి పరిష్కారం అయ్యే అవకాశాలు అధికం అవుతాయి.

ఇప్పటికే ఆంధ్రపత్రికలో వనితావాణి, విద్యారంగం —వేట సమస్య, నారీ సమస్య వంటి శీర్షికలద్వారా ఎన్నో రకాల సమస్యలకి చర్చావేదికలు ఏర్పాటు చేశాము.

దాదాపు ఇరవయ్యో లక్షల జనాభా గల జంట నగరాలలో నివసించే వనితల కోసం ఒక ప్రత్యేకమైన శీర్షిక ప్రారంభిస్తే బాగా ఉంటుందని **జంట నగరాలలో వనితాలోకం సమస్యలు** అన్న శీర్షికను మొదలు పెట్టాము.

ఈ కొత్త శీర్షిక హైదరాబాదు, సికింద్రాబాదులలో నివసించే వనితలకి మాత్రం పరిమితం అయి ఉంటుంది.

జంట నగరాలలో వనితలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు.

ఏ సమస్యని గురించి అయినా సరే వనితలు తమకు తోచినది రాసి పంపాలని మా కోరిక.

రచనలు 500 నుంచి 1000 అక్షరాల దాకా ఉంటే బాగా ఉంటుంది. ఇంతకు మించిన వాటిని వెయ్యటం కష్టం.

దాదాపు నిలో వనితా లోకం ఈ కొత్త శీర్షికలో ఉత్సాహంతో పాలుగొని దీనిని విజయవంతం చేయగలరని ఆశిస్తున్నాము.

ప్రచురించిన ప్రతి రచనకీ రు. 20 లు పారితోషికం పంపుతాము.

రచయితలు తమ రచనలలో తమ పోటోలు కూడా పంపితే రచనలలో బాటు వారిని వెయ్యగలము. పోటోతో పెద్దక రచయిత్రి సంతకం ఉండాలి.

నిబంధనలు :

★ రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే, కాగితానికి ఒక వంపుపు మాత్రమే సీరాలో రాసి ఉండాలి.

★ రచనలు సంపాదకుడు, ఆంధ్రపత్రిక, బషీర్‌బాగ్, హైదరాబాదు—29కి పంపాలి. వ్యక్తుల పేర పంపరాదు.

★ రచనలలో బాటు తమ స్వంత విరుపులవగా, లేదా మాత్రం పోలి జీకలిగిన కథలనుగా జతపరచినవారికి ప్రచురణకి స్వీకరించబడని రచనలగా, పోటోలు తిప్పి పంపగలము.

★ తాది నిర్ణయమే సంపాదకునిదే. ఈ విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటానికి వీలు ఉండదు.

★ రచనలు పంపే కవరు మీద స్పష్టంగా "జంట నగరాలలో వనితాలోకం సమస్యలు" అని రాసి ఉండాలి.

★ ప్రతి రచనతోనూ ఈ క్రింది కూపను జతపరచాలి. కూపను జతపరచని రచనల ప్రచురణకి పరిశీలించడం జరుగదు. ప్రతి ప్రతిమీద పేరూ, పూర్తి చిరునామా రాసి ఉండాలి.

పేరు _____

పూర్తి చిరునామా _____

_____

_____

_____

రా. వ. వ.

పంచదార లారీ అదృశ్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 19: ఇచ్ఛాపురం నుంచి కలకత్తాకు వెళ్లిన లారీ రు.68 వేలు విలువైన పంచదారతో సహా అదృశ్యమైన ఉదంతం తెలియవచ్చింది.

గుంటూరునుంచి ఇచ్ఛాపురానికి ఈ సరకు వెళ్లింది. ఇచ్ఛాపురంలో మరొక లారీకి కలకత్తాకు వెళ్లేందుకు సరకు వప్పగించబడింది. మార్చి 19న ఇచ్ఛాపురంలో ఆలారీ బయలుదేరివెళ్ళి గమ్యస్థానానికి చేరక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయబడింది.

ఈ లారీ కలకత్తానుంచి ఇచ్ఛాపురానికి వేరే సామగ్రితో వచ్చింది. బెంగాల్-ఒరిస్సా,ఒరిస్సా-ఆంధ్రప్రదేశ్ సరిహద్దులు దాటేందుకు ఆ లారీచక్ర తాత్కాలిక పర్మిట్లు ఉన్